
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 10 జనవరి 2023



విద్యార్థులకు పుస్తకాల బహూకరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో గల భవిత కేంద్రం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం డ్రాయింగ్ బుక్స్, క్రాయోన్స్ పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ చంద నాగలక్ష్మి, ఏళ్ల జ్యోతి, దోగిపర్తి సువర్ణ, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదాం బిక్షపతి, సరిత, వరలక్ష్మి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా పనులు నిలిపివేతకు కలెక్టర్ ఆదేశాలు

నవతెలంగాణ-చండూర్



ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో గట్టుప్పల గ్రామంలో నిర్మించ తలపెట్టిన క్రాంతి లాబరేటరీ నిర్మాణ పనులను ఆపివేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గట్టుపల తహసిల్దార్ సైదులు ద్వారా సోమవారం ఆదేశాలు క్రాంతి లాబరేటరీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం విలేకరులతో మాట్లాడారు. సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా గట్టుప్పల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కైలాసం మంత్రి కేటీఆర్‌కి జగదీష్‌రెడ్డికి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గట్టుపల్ మండల ప్రజలందరి తరఫున ధన్యవాదములు తెలియజేశారు. ఈ సమావేశంలో వెలమకన్నె సర్పంచ్ చలమల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ చాపల మారయ్య, బీఆర్ఎస్ నాయకులు కర్నాటి అభయ పాల్గొన్నారు.

పరగణా ప్రజల నాయకులు కాంతారెడ్డి : జూలకంటి

నవతెలంగాణ-మునగాల

మునగాల పరగణా ప్రజల ప్రియతమ నేత ఉప్పుల కాంతారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన కాంతా రెడ్డి బౌతికాయాన్ని ఆయన సందర్శించి నివాళు లర్పించారు. జమీందారి వ్యతిరేక పోరాటంలో తదనంతరం సాగిన విరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మునగాల పరగణాకు ఒక ప్రత్యేక చరిత్ర వుందన్నారు. అలాంటి పరగణా చరిత్రను కడదాకా నిలిపిన చరిత్ర కాంతారెడ్డికే దక్కుతుందన్నారు. బాల్యం నుండే పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని కొనియాడారు. మార్క్సిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడటంలో కాంతరెడ్డి పాత్ర అద్వితీయమన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటన్నారు. ధనిక రైతు కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నతనంలోనే కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులైయ్యారని తెలిపారు. జగన్నాధపురం గ్రామంలో కేశబోయిన ముత్తయ్య దగ్గర విద్యనభ్యసించి విప్లవ రాజకీయాలకు ఆకర్షితులైయ్యారని గుర్తు చేశారు. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సీపీఐ(ఎం) కోదాడ డివిజన్ కార్యదర్శిగా జిల్లా రైతు సంఘం నాయకుడి పనిచేశారని తెలిపారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంతారెడ్డి ఈ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఎత్తి పోతల ద్వారా రైతాంగానికి సాగునీరం దించిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. ఎత్తిపోతల సమస్యల పై అనే క పోరాటాలకు నా య క త్వం వహించారని తెలి పారు. పేదల సమస్యల పరి ష్కారం కోసం శ్రమించారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కాంతా రెడ్డి జీవితం ఆదర్శనీయమన్నారు. నిర్బంధ విచిన్నాలను ఎదుర్కొని పార్టీని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషించారని చెప్పారు. కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహారెడ్డి మల్లు స్వరాజ్యం మల్లం వెంకట నర్సింహారెడ్డి వంటి నాయకులతో సంప్రదిస్తూ పార్టీ పురోభివృద్ధికి పొటుపడ్డారని తెలిపారు. ఆయన మృతికి పార్టీ జిల్లా కమిటీ తరుపున సంతాపం తెలిపారు. కాంతారెడ్డి బౌతికాయాన్ని సందిర్శించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మ ల్లయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు వేనేపల్లి చందర్‌రావు నలమాద పద్మావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, ఎకనామిక్స్ రీడర్ అందె సత్యం, రిటైర్డ్ ఐఎగస్ అధికారి బుర్రి రామయ్య, బిఆర్ఎస్ నాయకులు కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి, మునగాల ఎం పిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, వాసవీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ వంగవేటి వెంక ట గురుమూర్తి, సిపిఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంక టేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, పల్లె వెంకటరెడ్డి, మిట్ట గణ్పుల ముత్యాలు, కోటా గోపి, కొలిశెట్టి యాదగిరి రావు, సిఐటియు నాయకులు సోమపంగు రాధాకష్ణ, జుట్టుకొండ బసవయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మునగాల సింగిల్ విండో చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్, వివిధ మండ లాల పార్టీ కార్యదర్శులు బెల్లం కొండ సత్యనారాయణ, వట్టెపు సైదులు, రాపోలు సూర్యనారాయణ, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మీ, కోదాడకు చెందిన పలువురు వైద్యులు కాంతారెడ్డికి పూ లమాలలు నివాళులర్పించారు. అంతకు ముందు కాంతారెడ్డి భార్య సక్కుబాయమ్మను, కుమారుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని కుమార్తెలు అనంత లక్ష్మీ, విజయ లక్ష్మీలను పలువురు పరామ ర్శించి ఓదార్చారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి





నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జునరెడ్డి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



నివాళులర్పిస్తున్న దయాకర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మ



మాట్లాడుతున్న నంద్యాలనర్సింహారెడ్డి

ఉప్పల కాంతారెడ్డి మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ సాయుధ పోరాట యోధులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి సోమవారం తెల్లవారుజామున కోదాడలో మృతి చెందారు. వారి మృతికి సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయుధ రైతంగ పోరాటం, మునగాల పరిగణతో పాటు కోదాడ, గరిడేపల్లి, నడిగూడెం జమీందారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. మునగాల పరిగణలో భూపోరాటాలు చేసి పేదలకు ప్రభుత్వ పోరంబోకు భూములను పంచిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్, నాటి ప్రభుత్వాలు పెట్టిన ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని జైలుకు సైతం వెళ్లారని గుర్తు చేశారు. ఎంతోమంది హత్యకు గురైన మొక్కవోని దీక్షతో పార్టీని నడిపించడంలో, క్యాడర్‌ను తయారు చేయడంలో మంచి కృషి ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఆయన సీపీఐ(ఎం) వైపు నిలబడి కోదాడ నియోజకవర్గంతో పాటు నాటి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కూడా పార్టీని పునర్నిర్మించడంలో అరిబండి లక్ష్మీనారాయణ, మేదరమెట్ల సీతారామయ్యతో పాటు ఇంకా అనేకమంది నాయకులతో పని చేశారని పేర్కొన్నారు. ఆయన ఇల్లే ఒక పోరాట కేంద్రంగా ఉండేదని, విజయవాడ నుండి హైదరాబాద్‌కు వెళ్లే పార్టీ రాష్ట్ర నాయకులు అక్కడ ఆగి ఉద్యమ వివరాలను తెలుసుకొని అనేక అనుభవాలను, గుణపాటాలను నేర్చుకున్నారని గుర్తు చేశారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య, మోటూరు, ఎల్బీజీ, నండూరి ప్రసాదరావు మొదలగు నాయకుల స్ఫూర్తి వారి మీద పడిందన్నారు. ఉమ్మడి జిల్లా సాయుధ పోరాట యోధులు, పార్టీ నాయకులు మల్లు వెంకట్ నరసింహరెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి, పైన పై నాయకులే కాకుండా అనేకమంది స్ఫూర్తితో మునగాల పరిగణలో ఒక వినూతనమైన ఉద్యమాలను నిర్మించిన మహా నాయకుడని తెలిపారు. ఈ ప్రాంతంలో కొత్తగా వచ్చే వారికి ఒక స్ఫూర్తిదాతగా నిలిచారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) సభ్యుల నుండి జిల్లా కమిటీ సభ్యుడి వరకు 2001 వరకు పని చేశారని చెప్పారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకే తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కాంతారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-కోదాడరూరల్



కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి మృతి సీపీఐ(ఎం) తీరని లోటని పలువురు నాయకులు అన్నారు. పట్టణంలో గత కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురై ఉప్పల కాంతారెడ్డి సోమవారం మృతి చెందాడంతో వారి భౌతిక కాయాన్ని పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయానికి తరలించారు. ఆయన భౌతికయానికి పట్టణంలోని పార్టీ నాయకులు, పలువురు నాయకులు ఆయన భౌతికయానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పలువురు నాయకులు ఆయన పార్టీకి, ప్రజలకు చేసిన సేవను గుర్తు చేశారు. అనంతరం ఆయన భౌతికాయాన్ని మునగాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టు కొండ బసవయ్య, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, వివిధ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పాండురంగారావు, వంగవీటి రామారావు, డాక్టర్లు జాస్తి సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

మునగాల పరగణా ప్రజల ప్రియతమ నేత కాంతారెడ్డికి కన్నీటి వీడ్కోలు, విప్లవ జోహార్లు

నవతెలంగాణ-కోదాడరూరల్, మునగాల






మునగాల పరగణ జమీందారి వ్యతిరేక పోరాటం. తదనంతరం సాగిన విరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ చారిత్రాత్మక పోరాటంలో ఉద్భవించిన ఉత్తమ పుత్రులలో ఉప్పల కాంతరెడ్డి ఒకరు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు ఆయన బాల్యం నుండే పోరాట మార్గం ఎంచుకున్నాడు. చిన్ననాడే బాలల సంఘాల్లో చేరి విప్లవ రాజకీయాల్లో ఓనమాలు దిద్దుకున్నాడు. ఏడు దశాబ్దాల పాటు విరామం ఎరగని పోరాటయోధుడుగా ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ముక్క ఓని ధైర్యంతో మునగాల పరగణ మార్క్సిస్టు పార్టీ ఉద్యమాలో అతివాదాన్ని, మిత వాదాన్ని, ముఠా దోరణలను ఎదిరించి అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ మార్క్సిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడటంలో కాంతరెడ్డి పాత్ర అద్వితీయం. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరనిలోటు. 14 జులై1935 లో ఉప్పల వెంకయ్య సీతమ్మకు ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. పరగణ లోని జగన్నాధపురం గ్రామంలో కేశ బోయిన ముత్తయ్య దగ్గర విద్యనభ్యసించి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడైనారు. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సిపిఎం కోదాడ డివిజన్ కార్యదర్శిగా జిల్లా రైతు సంఘం నాయకుడిగా 1970 నుండి 80 వరకు మునగాల గ్రామ పంచాయితీ సర్పంచిగా సింగిల్ విండో చైర్మన్ గా లిఫ్ట్ ఈ రిలేషన్ చైర్మన్‌గా, హుజూర్నగర్ ఎల్ ఎం బి బ్యాంక్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ నీతిగా నిజాయితీగా ఆదర్శ కమ్యూనిస్టుగా అజాతశత్రువుగా ప్రజల వెన్నంటూ నిలబడ్డ కాంత రెడ్డి జీవితం ఆదర్శనీయం.

పరగణ చారిత్రిక నేపథ్యం

మునగాల ప్రాంతనికి పురాతన చరిత్ర కలిగి ఉంది. క్రీ.శ 1262 నుండి 1326 మధ్యకాలంలో కాకతీయ చక్రవర్తులకు సామాంతరాజ్యంగా ఉండేది. కాకతీయుల పాలన అనంతరం మొగల్ చక్రవర్తులు కాలంలో దేశ్ముఖలు. జమీందారులు పరిపాలిస్తుండేవారు ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశించడంతో మునగాల పరగణ ప్రాంతాన్ని నైజాం నవాబ్ బ్రిటిష్ వాళ్లకు అప్పజెప్పాడు. అనేక సంవత్సరాల పాటు మునగాల పరగణ చుట్టు ప్రాంతాలు నైజాం నవాబ్ పాలన కింద ఉండేది మునగాల పరమ మాత్రం బ్రిటీష్ ఏలుబడిలో ఉండేది. నాడు తెలంగాణలో సాగుతున్న సాయుధ పోరాట యోధులకు మునగాల పరగణ అండనిచ్చి ఆశ్రయం కల్పించింది. 1947 స్వాతంత్రం తర్వాత అనేక సంవత్సరాలు మునగాల పరగణ కృష్ణా జిల్లాలో అంతర్భాగం ఉన్నది ఈ కాలంలో మునగాల జమీందారికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో నండూరి ప్రసాద్‌రావు నాయకత్వం సాగిన పోరాటం అనేక విజయాలు సాధించాం. అనంతరం 1959 జులై 1వ తేదీన మునగాల పరగణను నల్గొండ జిల్లాలో అంతర్భాగం చేయడం జరిగింది. జమీందారీ వ్యతిరేక పోరాటం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం. బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలో పరగణ ప్రజలు భాగస్వాములై. మునగాల పరిగణ తొలి అమరుడు చీమ గురువయ్య స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నాయకత్వం వహించి అనేక విజయాలు సాధించారు. అనంతరం మార్క్సిస్ట్ పార్టీ నాయకత్వన సాగిన భూ పోరాటాలు, ప్రజా పోరాటాలు, కూలిపోరాటాలు, రైతాంగ ఉద్యమాలను పరగణ ప్రజలు ఎర్రజెండాను హ క్కున చేర్చుకున్నారు. నిర్బంధ విచిన్నాళ్లను ఎదుర్కొన్న కాంతరెడ్డి. 1996లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాక్సిస్ట్ పార్టీ ఉద్యమం విచ్చిన్నానికి గురైనప్పుడు పార్టీని కాపాడటంలో కామ్రేడ్ కాంత రెడ్డి ముఖ్యమైన పాత్ర పోషించారు కోదాడ ప్రాంతంలో సీపీఐ(ఎం) ప్రతి ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించేది. మార్క్సిస్ట్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆనాడు పాలక పార్టీలైన కాంగ్రెస్. తెలుగుదేశం.. అతివాద పార్టీలు సిపిఐ(ఎం) పైన కక్షగట్టి తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగించాయి. ఈ నేపథ్యంలో కోదాడ డివిజన్ ఉద్యమం అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నది. 2 దశాబ్దాల పాటు పార్టీ నాయకులపైన నిర్బంధం సాగింది. వందలాది కేసుల మోపపడ్డాయి. అనేకమంది నాయకులను దారి దాచి అతి దారుణంగా హత్య గావించబడ్డారు. మెడికల్ లాంటి యువత తమ ప్రాణాలను తృణ పాయంగా అర్పించారు. మునగాల పరగణాలో నరసింహులగూడెం, జగన్నాధపురం, కలకోవా, తాడువాయి, కొక్కిరేణి, రేపాల, మాధవరం, నెలమరి, సిరిపురం, బృందావనపురం తో పాటు మల్లారెడ్డిగూడెం గ్రామాల్లో పార్టీ పైన దాడులు హత్యలు పరంపర సాగింది. నరసింహుల గూడెం గ్రామంలో ఆదిరెడ్డి, అమీర్, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొంత శ్రీనివాస్ రెడ్డి, పులిందర్‌రెడ్డి, మల్లారెడ్డిగూడెం గ్రామంలో కందుల గురువారెడ్డ్, ఎర్రబోలు వెంకటేశ్వర్ రెడ్డి హత్యకు గురయ్యారు. వీరి తోపాటు అనేక గ్రామాల్లో కార్యకర్తలపైన నాయకుల పైన దాడులు కొనసాగాయి. పోలీసులు అధికార పార్టీ అండతో అక్రమ కేసులు మోపి జైలలో నిర్బంధించారు సుదీర్ఘ కాలం పాటు కోదాడ డివిజన్ ఉద్యమం పైన మునగాల పరగణ గ్రామాల పైన మండే కొలిమిలా నిర్బంధం కొనసాగింది ఎన్నో నిర్బంధాలను.విచ్చిన్నాలను ఎదుర్కొని నాటినుండి నేటి వరకు ప్రజలు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్నారు పరగణ పోరాట స్మృతులు నేటికి ప్రజల మదిలో స్మరిస్తూనే ఉన్నాయి. కాంత రెడ్డి ఉద్యమంపై వస్తున్న నిర్బంధాలను ఎదుర్కొంటూ కార్యకర్తలను కాపాడటంలో ప్రభుత్వము. పోలీసులు కొనసాగిస్తున్న నిర్బంధ కాండ పైన ప్రజలను సమీకరించి గొంతెత్తి నినదించేవారు. కోదాడ డివిజన్ వ్యాప్తంగా విచిన్నాళ్లను నిర్బంధాలను ఎదుర్కొంటూనే పార్టీ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించాడు. కోదాడ పట్టణాన్ని కేంద్రంగా చేసుకునేందుకు అరిబండి లక్ష్మీనారాయణ సహకారంపార్టీ కార్యాల నిర్మాణం నడిగూడెం, మునగాల కేంద్రంలో పార్టీ కార్యాల నిర్మాణానికి కాంతారెడ్డితో పాటు గట్టు వెంకటరామయ్య కృషి మరువలేనిది. డివిజన్వ్యాప్తంగా పార్టీ ప్రాబల్యాన్ని పెంచేందుకు స్థానిక ఎన్నికల్లో తోపాటు నిర్బంధాలు వచ్చినప్పుడు డల్ల కామ్రేడ్ వి .ఎన్ మేదరమట్ల సీతారామయ్యతో నిరంతరం సంప్రదిస్తూ ఎత్తుగడలు రూపొందించేవాడు. పరగణ గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీ రావటంలో కాంతరెడ్డి పాత్ర మరువలేనిది. ఆయన కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడు సోమవారం తెల్లవారుజామున కోదాడలో మృతి చెందాడు. ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు. ఆయన జీవితం ఆదర్శం కాంతరెడ్డి ఆశయ సాధన కోసం మనందరం పునర్ అంకితం.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు



ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యను పరిశీలించి తగు న్యాయం చేయాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 42 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలతో జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాదాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జిదారునికి అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, గృహ నిర్మాణశాఖ పి.డి.రాజ్ కుమార్, బీసీ సంక్షేమశాఖ అధికారిణి పుష్ప లత, ఎస్.సి.అభివృద్ధిశాఖ అధికారిణి సల్మా భాను,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బాల కృష్ణ, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలతో కార్మికుల కుటుంబాలు రోడ్డుపడుతున్నాయ్

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పెరిగిన ధరలతో కార్మికుల కుటుంబాలు రోడ్డుపడుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మిషన్ భగీరథ కాంటాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వీరారెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలకుపైగా మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, పెరిగిన నిత్యవసరాల ధరలతో కార్మికుల కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీపీ, రాఘవ, మణికంఠ సంస్థలు గత నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు 26 వేలు చెల్లిస్తూ, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొబైల్, పెట్రోల్ అలవెన్సెస్, వ్యక్తిగత ఇన్సూరెన్స్, హెల్త్ కార్డు మంజూరు చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని, అర్హులైన వారికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జంజరాల శ్రీనివాస్, నేలపట్ల అశోక్, కర్నాటి వెంకన్న, గుర్రం వెంకటేశం, ఉయ్యాల ఆంజనేయులు, బ్రహ్మచారి, వేముల సైదులు, సింగం రమేష్, ఏర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'కు ఏర్పాట్లు పూర్తి చేయండి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించి వలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 48 వార్డులకు 48 మంది వార్డ్ అధికారులను, 8 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. క్యాంపు ఏర్పాటు సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, కుర్చీలు, బల్లాలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శాఖ, అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలకాంతారెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి


నవతెలంగాణ-పాలకీడు




సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మునగాల పరిగణ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉప్పల కాంతరెడ్డి పార్థివ దేహానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరావు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జమీందారీ వ్యతిరేక పోరాటంలో కీలకపాత్రను పోషించిన కాంతరెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్నారు. సుదీర్ఘకాలం పాటు మునగాల సర్పంచిగా, ఉమ్మడి హుజూర్నగర్ డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శిగా, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యునిగా,వివిధ రకాల పదవులు అలంకరించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. వారి ఆశయ సాధన కోసం సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కమిటీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.

23న పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండరూరల్



ఏండ్ల తరబడి గుంతల మయంగా ఉన్న రోడ్ల ప్రమాదాలకు గురై ప్రజలు మరణిస్తున్నారని, వెంటనే ముషంపల్లి నుండి నల్లగొండకు డబుల్ రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని వెలుగు పల్లి గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన రోడ్ల దుస్థితి మారడం లేదని, నల్లగొండ నుండి ముషంపల్లి, నిడమనూరు, త్రిపురారం, మాడుగుల పల్లి వెళ్లే దారి నిత్యం రద్దీగా ఉంటూ వందలాదిమంది ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుంటారని, అనేక మంది యాక్సిడెంట్లకు గురి చనిపోయారని కాలు చేతులు విరిగిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని పదేపదే చెబుతున్నప్పటికీ పూర్తి చేయడంలో శ్రద్ధ కనబడడం లేదని తెలిపారు. వెలుగు పల్లి నుండి దుప్పలపల్లి రైల్వే బ్రిడ్జి వరకు రైతులు వరి ధాన్యం పత్తి నిత్యం మార్కెట్కు తరలిస్తారని నల్లగొండ మిర్యాలగూడ నకరికల్లు లో అత్యధికంగా మిల్లులు ఉండడం వలన ఆ దారి రద్దీగా మారిందని వెంటనే భేటీ డాంబర్ రోడ్డు గా మార్చాలని అన్నారు. మధ్యలో కోటప్ప ముత్తడి కాలువ వెంబడి కంచ లేకపోవడం వలన ఎలాంటి ప్రమాదం జరిగినా బతికే పరిస్థితి కనపడటం లేదని కాలువ ఒడ్డుకు కంచె ఏర్పాటు చేయాలని అన్నారు. అన్నారం అన్నరెడ్డిగూడెం వరకు గుంతల మయంగా మారిందని అనునిత్యం పాల వ్యాపారులు నల్లగొండకు పాలు తీసుకురావడం ప్రమాదాలకు లోన్ అవుతున్నారని ఆ రోడ్డును కూడా వెంటనే పూర్తి చేయాలని, ఈనెల 23న ముషంపల్లి నుండి నల్లగొండ కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు దొండా కృష్ణారెడ్డి, జిల్లా అంజయ్య, కండే యాదగిరి, భక్తుల బక్కయ్య, శ్రీనివాసు, వెంకటరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

నార్కట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా సార సుల్తానా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా సార సుల్తానా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి లహరి హాజీపూర్‌కు బదిలీపై వెళ్లారు .వైద్యాధికారి సార సుల్తానా చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు నియమితులై, నార్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పూర్తిస్థాయి, అదనపు బాధ్యతలు స్వీకరించారు.

వేతనాల కోసం ఎదురుచూపులు బాధాకరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు వేతనాల కోసం రోజుల తరబడి ఎదురు చూడటం బాధాకరమైన విషయమని బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు చెల్లింపులు జిల్లాలవారీగా ఉండడం ఇంకా చాలా జిల్లాలకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. వేతనాల చెల్లింపులో ఆలస్యంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గృహ సంబంధ చెల్లింపులు, వ్యక్తిగత రుణ చెల్లింపులు సకాలంలో జరగకపోవడంతో అపరాధ రుసుము చెల్లింపుతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 10 రోజులు గడుస్తున్నా ఇంకనూ అనేక జిల్లాల ఉద్యోగులకు వేతనాలు అందలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెలా ఒకటో తేదీన వేతనలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి పత్రికలే

- తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయని మర్రిగూడ మండల తాసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వార్తలను ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణ పత్రికది ప్రత్యేకమైన శైలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీ తారక రామన్, టీడబ్ల్యూజే-143 మండల అధ్యక్షుడు వడ్డే రమేష్, జనరల్ సెక్రెటరీ పల్లె యాదయ్య, ఉపాధ్యక్షులు తుప్పరి రఘు, నవతెలంగాణ ప్రతినిధి ఏర్పుల శ్రీశైలం, గుణగంటి యాదయ్య, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, మధు, పాండు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల దృష్టికి తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ వరుణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సిలువేరు శేఖర్, జిట్ట బొందయ్య, దాసరి నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు శీలా రాజయ్య, రుద్రారపు పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఏనుగు అంజిరెడ్డి, రిపోర్టర్లు చెరుపల్లి శ్రీనివాస్, సూరపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వలస పిల్లలను పాఠశాలలకు పంపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలను పాఠశాలలకు పంపే బాధ్యత ఇటుక బట్టీల యజమానులు వహించాలని, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు రామచంద్రయ్య, వంగూరు వీరయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గూడూరు, కొత్తగూడెం గ్రామాల వద్ద ఇటుక బటీలలో పనిచేస్తున్న ఒరిస్సా వలస కార్మికుల పిల్లలను కలిసి వారందరూ భట్టీల వద్దనే చదువుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఒరిస్సా నుండి వచ్చిన విద్యావంతున్ని వాలంటీర్‌గా నియమించి మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, ప్రభుత్వం ద్వారా అందించే ఏర్పాటు చేశారు. బడిబైటి పిల్లల సర్వేలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారందరూ పాఠశాలల్లో వయసుల వారీగా తరగతులు కేటాయించి వారి వారి భాషల్లోనే విద్యను అందించే బాధ్యత ఇటుక బట్టి పరిశ్రమ యజమానులు తీసుకోవాలని సూచించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం. బాలాజీనాయక్, సీఆర్‌పీ శ్రీనివాసచారి, ఇటుక బట్టీల యజమానులు రమణయ్య, మోహన్ రావు తదితరులున్నారు.



ప్రజలకు త్వరితగతిన బూస్టర్ డోస్ వేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజారోగ్యంలో భాగంగా ప్రజలందరికీ త్వరితగతిన బూస్టర్ డోస్ వెయ్యాలని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాల బాలికల సమస్యల నిర్మూలనకు జిల్లా నుండి వచ్చిన సదరధికారికి తక్షణమే బాలల పరిరక్షణ కమిటీలు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీఓ నాగలక్ష్మి, ఎంపీటీసీలు సామ మల్లమ్మ, గాధగోని శ్రీలత, దాసరి వీరార్జున్ రెడ్డి, లోడే సాగర్, బోయిల కిషోర్, కోఆప్షన్ సభ్యులు కాసింఖాన్, సర్పంచులు పగడాల సైదులు, మాలే నవీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలలో10/10 సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పదో తరగతి వార్షిక పరీక్షలలో10/10 సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బీ. భిక్షపతి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం క్లాసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాబోవు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో 100శాతం విద్యార్థులు ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పామనగుండ్ల నుండి మర్రిగూడ బైపాస్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- లేదంటే దీక్షలు చేపడతాం
- ప్రజల ప్రాణాలు పోతుంటే చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జాతీయ రహదారి 65 పామనగుండ్ల నుండి వయా పిట్టంపల్లి మీదుగా మర్రిగూడా బైపాస్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో ప్రారంభమైన పాదయాత్ర బాదేగూడెం, చంద్రగిరి విలాస్ తాళ్లబాయిగూడెం, మర్రిగూడ బైపాస్, పెదగడియారం, ప్రకాశంబజార్, మిర్యాలగూడ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలకు



అనుసంధానం చేస్తూ తక్కువ సమయంలో జిల్లా కేంద్రానికి రావడానికి నార్కట్‌ల్లి, కట్టంగూర్, శాలిగౌరారం మండలాల గ్రామాల వారికి ఉపయోగకరమైన జాతీయ రహదారి 65 పాములగుండ్ల నుండి పిట్టంపల్లి మీదుగా మర్రిగూడా బైపాస్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డుపై గతంలో అనేక ప్రమాదాలు జరిగి గాయాలపాలై మరణించిన ఘటనలు ఉన్నాయని ఆవేదన చెందారు. బస్సులు రాకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఆటంకం జరుగుతుందని, రైతులు ధాన్యం అమ్ముకోవడానికి నల్లగొండకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజువారి దినసరి కూలీలు నల్లగొండకు ఉపాధి నిమిత్తం రావడం కోసం రోడ్డు రవాణా బాగాలేక ఆటోలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, నకిరేకల్ ఎమ్మెల్యేలు నల్లగొండ, భువనగిరి ఇద్దరు ఎంపీలు ఉన్న ఈ రోడ్డుకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. తక్షణమే జిల్లా



కలెక్టర్ ఈ రోడ్డును పరిశీలించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధగూడం నుండి మర్రిగూడా బైపాస్ వరకు చర్లపల్లి చెరువు ఉన్నందున డబల్ సీసీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ పామనగుండ్ల నుండి మర్రిగూడా బైపాస్ వరకు అనుసంధానంగా ఉన్న ఇస్మాంపల్లి రోడ్డు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నల్లగొండ నుండి పామనగుండ్ల మీదుగా ఎరసానిగూడెం వరకు బస్సు వెళ్లేదని రోడ్డు బాగు లేకపోవడంతో బస్సులు ఆపివేశారని, ఎరసానిగూడెం వరకు మరమ్మత్తులు చేపట్టి ఆర్టీసీ బస్సు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. తాల్లబాయిగూడెం నుండి చంద్రగిరి విలాస్ వరకు, చర్లపల్లి నుండి బాధగూడం వరకు లింకు రోడ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, నల్గొండ పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పిట్టంపల్లి మాజీ సర్పంచ్ ఎన్న నర్సిరెడ్డి, నల్లగొండ మండల కార్యదర్శి నాలపరాజు సైదులు, నల్లగొండ పట్టణ, కట్టంగూరు మండల నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, వంగర సత్తయ్య, దండెంపల్లి సరోజ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, కాసర్ల గౌతంరెడ్డి కోట్ల అశోక్ రెడ్డి, మురారి మోహన్ ఉడుగుడ్ల రామకృష్ణ , జాల ఆంజనేయులు, పెంజర్ల కృష్ణ, గుండాల నరేష్, గంజి నాగరాజు, మాదా సైదులు, ఎన్నామల్ల నర్సింహ , గోలి స్వామి, దెవెంద్ర బాబు, గుండమల్ల బిక్షం, ఉమారాణి, మంజుల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పాదయాత్రకు పలు పార్టీల మద్దతు...

పామనగుండ్ల నుండి మర్రిగుడా బైపాస్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) నల్లగొండ పట్టణ, కట్టంగూరు మండల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు బీఆర్ఎస్, కాంగ్రెస్ సమాచార హక్కుకు సాధన సమితి నాయకులు, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు షోగోని సాయిలు, గాదపాక సందీప్, కేశవులు, ఎన్న వెంకట్‌రెడ్డి, గాదపాక మధు, నజీర్‌లు మద్దతు ప్రకటిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.

నల్లగొండకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

పాదయాత్రను ప్రారంభించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూరు

జాతీయ రహదారి 65 నుండి పామనగుండ్ల, ఇస్మాయిల్‌పెల్లి, పిట్టంపల్లి మీదుగా నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని పిట్టంపల్లి గ్రామం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టిన పాదయాత్రను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రమైన నల్లగొండకు వెళ్లేందుకు కట్టంగూరు, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాలకు చెందిన 20 గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి గుండా వెళ్తారని ప్రస్తుతం ఉన్న రహదారి పూర్తిగా గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నకిరేకల్ నలగొండ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ ఉన్న ఈ రోడ్డును డబల్ రోడ్డు చేయడం ఎంతగానో అవసరమన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు అధ్వాన స్థితిలో ఉండడంతో అనేక ప్రమాదాలు జరిగి చాలామంది ప్రయాణికులు గాయాల పాలయ్యారని అన్నారు. రోజువారి దినసరి కూలీలు, రైతులు ఉపాధి కొరకు నల్లగొండకు



వెళ్తారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఈ రోడ్డుని పట్టించుకోవడం లేదని అందుకే ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. కలెక్టర్ తక్షణమే ఈ రోడ్డును పరిశీలించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, పిట్టంపల్లి మాజీ సర్పంచ్ ఎన్నా నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు మురారి మోహన్,



కక్కిరేణి రామస్వామి, మాద సైదులు, గుడిగుంట్ల రామకృష్ణ, దండంపల్లి శ్రీను, నాగులపాటి మల్లేష్, కారింగు మల్లేష్, ఇస్మాయిల్ పెల్లి శాఖ కార్యదర్శి పెంజర్ల కృష్ణ, పిట్టంపల్లి శాఖ కార్యదర్శి గోలి స్వామి, పెంజర్ల దేవేందర్, చిలుకూరు సైదులు, ముస్కు రవీందర్ పాల్గొన్నారు.

పాదయాత్రకు పలు పార్టీల మద్దతు

65 జాతీయ రహదారి నుండి నల్లగొండ మర్రిగూడ బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) చేపట్టిన పాదయాత్రకు పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులుతో పాటు సమాచార హక్కు సాధన సమితి మద్దతు ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.

కట్టంగూరు ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి

- ప్రజా సంఘాల నేతలు డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ

కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన బాలిక విషయంలో ఎస్సై వ్యవహరించిన తీరు అనుమానస్పదంగా ఉందని, నిందితులను వదిలివేయడం వలన తిరిగి మళ్ళీ అమ్మాయిని కిడ్నాప్ చేశారని, ఇంతటి నిర్లక్ష్యం వహించిన కట్టంగూరు ఎస్సై విజయ్ కుమారును వెంటనే సస్పెండ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బాధిత కుటుంబం ప్రజాసంఘాలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాలిక(15) 9వ తరగతి చదువుతున్నదనీ ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన యాకాల శ్రీకాంత్ మాయ మాటలు చెప్పి ఇంటి నుంచి తీసుకెళ్లి అత్యాచారం జరిపి సూరత్‌కు అమ్మాయిని తీసుకెళ్లగా అతనిపై కేసు నమోదు జరిగిందన్నారు. పోలీసులు నిందితుడిని విచారణ చేస్తున్న క్రమంలో రాజకీయ ఒత్తిళ్ల ఇతర కారణాల చేత ఎస్సై విజయకుమార్ నిందితుడిని వదిలేశాడన్నారు. ఫోక్సో చట్టం, అత్యాచార చట్టం నమోదు చేసి బాధిత బాలికను ఆస్పత్రిలో టెస్ట్ జరిపి జడ్జి ముందు వాంగ్మూలం కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇంత సీరియస్ కేసు విషయంలో నిందితుడిని రిమాండ్ చేయకుండా వదిలివేయడం వల్ల, ఎస్సై నిర్లక్ష్యం వహించడంతో తిరిగి గత నెల 30 న బాలికను మళ్లీ కిడ్నాప్ చేసి ఇప్పటికీ ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ విధంగా వ్యవహరించడం వలన కట్టంగూరు మండలంలోని ప్రజలకు రక్షణ లేదని భరోసా లేదని నిందితులకు



కొమ్ముగాసే ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రమా రాజేశ్వరిని కోరామని తెలిపారు. గతంలో కూడా సదరు ఎస్సైపైన చట్టపరిధికి లోబడి పని చేయడం లేదని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో నిర్లక్ష్య సమాధానం చెబుతాడనే అనేక ఆరోపణలు ఉన్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నేటికీ స్పందన లేదని అమ్మాయి ఆచూకీ తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారి పైన తక్షణమే చర్యలు తీసుకోకపోతే పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో కలిపి ధర్నా నిర్వహించనున్నట్టు ప్రజాసంఘాల నేతలు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులుగౌడ్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల సైదులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, దుగ్గినెల్లి గ్రామ ఉపసర్పంచ్ ఊట్కూరు యాదగిరి, ఎస్ఎంసీ చైర్మెన్ వనం రాంబాబు, చెరువుగట్టు దేవస్థానం కమిటీ మెంబర్ బండమీది లింగస్వామి, మన్నెం సునీత, మన్యం శిరీష, వార్డు మెంబర్ సురిగి మాధవ్, నాగరాజు, కోటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇటుకబట్టీలలో బాలకార్మికులను నియమించొద్దు

- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బాల కార్మికుల చట్టం 1986 ప్రకారం ఇటుక బట్టీలలో 18 ఏండ్లలోపు బాల కార్మికులను పనిలో నియమించవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా ఇటుక బట్టీల యజమానులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బట్టీల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటుక బట్టీలలో పని చేసే అంతర్ రాష్ట్ర వలస కార్మికుల కుటుంబాలలో గర్భిణీ స్త్రీలకు, 6 సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం, బట్టీలకు దగ్గర వున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించాలని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. నల్లగొండ పట్టణం చర్ల పల్లి , జి.కె.అన్నారం లలో ఇటుక బట్టీలలో ఒక్కొక్క చోట 15 మంది పని చేస్తున్నారని, బట్టీల యజమానులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రెండు రోజులలో అర్హులైన గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు పోషకాహారం పంపిణీ చేసి రిపోర్ట్ చేయాలని ఆమె స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇటుక బట్టీలలో పని చేసే వలస కార్మికుల జాబితా సేకరించి 15 రోజులలో సమర్పించాలని ఉప కమిషనర్ కార్మికశాఖను ఆదేశించారు. వలస కార్మికులకు సంబంధించి వివిధ సౌకర్యాలు, చర్యలను సంబంధిత అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మిక కుటుంబాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ పంపిణీ చేసేందుకు అర్హులైన జాబితా 15 రోజులలో సమర్పించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ఆ జాబితా కమిషనర్ పౌర సరఫరాల శాఖ కు రేషన్ మంజూరుకు పంపించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కార్మిక శాఖ ఉప కమిషనర్ రాజేంద్రప్రసాద్, బాలల సంరక్షణ అధికారి గణేష్, మిషన్ భగీరథ ఈ ఈ ముజీబుద్దిన్,డిపిఓ విష్ణు వర్ధన్,లీడ్ మేనేజర్ శ్రామిక్, డీపీఆర్‌ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాన్ మస్టర్ రోల్ వర్కర్‌ల వేతనాల నిర్ణయంపై సమావేశం

నాన్ మస్టర్ రోల్ వర్కర్‌ల వేతనాలు 2022 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు నిర్ణయించేందుకు అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా కార్మికశాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో పని చేస్తున్న మస్టర్ రోల్ వర్కర్‌లు నైపుణ్య, అర్థ నైపుణ్య, నైపుణ్యం లేని,పార్ట్ టైం వర్కర్ ల వేతనాలు నిర్ణయం చేసేందుకు కార్మిక శాఖ,పంచాయతీ రాజ్, ఎస్.సి అభివృద్ధి శాఖ,బి. సి.సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం చర్చించి వేతనం నిర్ణయంపై అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్మికశాఖ ఉప కమిషనర్ రాజేంద్రప్రసాద్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్, వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్ బాబు, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి సల్మా భాను, బిసి సంక్షేమ శాఖ అధికారిణి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

డైలీవేజ్ వర్కర్లకు డీటీడీఓ ద్వారా వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం, ఫుల్ టైం వర్కర్లకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డీటీడీవో ద్వారానే నేరుగా వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల, గిరిజన హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా అదరపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 200 మంది డైలీ వర్కర్లు 14 గంటలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. మెజార్టీ కార్మికులు గిరిజన, దళితులు వీరి పట్ల అధికారులు కనీసం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనీ ఆవేదన చెందారు. జిల్లాలో గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వీరికి ఇచ్చే వేతనాలు తక్కువగా ఉంటే అవి కూడా ఏడు నెలల వరకు ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. రాష్ట్రం మొత్తం డీటీడీవోల ద్వారా వేతనాలు చెల్లిస్తుంటే నల్లగొండ జిల్లాలో మాత్రం వార్డెన్లకు, హెడ్ మాస్టర్‌లకు అధికారం ఇచ్చి వేతనాలు సకాలంలో ఇవ్వకుండా కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. నెలకు 30 రోజులు పని చేస్తున్న వీరికి కొంతమంది 26 రోజులకే వేతనాలు చెల్లిస్తూ కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని తెలిపారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, యూనియన్ నాయకులు సంగ్య నాయక్, రమేష్ నాయక్, శంకర్‌నాయక్, చీనా నాయక్, పద్మ, మరియమ్మ, దేవా నాయక్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



పే చానళ్ళ రేట్లు పెంచొద్దు

- ఏంఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-హాలియా : టీవీ పే ఛానల్ రేట్లు పెంచి సామాన్యులపై భారాల మోపుతూ ట్రాయ్ తీసుకునే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేబుల్ ఆపరేటర్ల జిల్లా ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో స్థానిక గెస్ట్ హౌస్‌లో జరిగిన కేబుల్ ఆపరేటర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా కేబుల్ రంగంలో లక్షకుపైగా ఆపరేటర్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, పరోక్షంగా మరో లక్ష కుటుంబాలు ఆధారపడుతున్నాయని, వీరి పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేప పడుతుందన్నారు. సెటప్ బాక్స్‌లు రావడంతో కేబుల్ ఆపరేటర్ల జీవన ఉపాధి దెబ్బతిన్నదని అనేకమంది ఆత్మహత్యల గురైనరని తక్షణమే వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ట్రాయ్ నిర్ణయాలు ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి పూర్తిగా విస్మరించి స్వయం ఉపాధి పొందుతున్న కేబుల్ ఆపరేటర్ల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని, కేబుల్ ఆపరేటర్లకు అండగా ఉండి వారి ఉద్యమానికి పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కేబుల్ ఆపరేటర్ల జిల్లా నాయకుడు తోటిపల్లి కొండల్, ఆపరేటర్లు హైమద్ అలీ, ఆంజనేయులు, శ్రావణ్, శంకర్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- నల్లగొండ పట్టణంలో 8 టీంల ఏర్పాటు
- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి
- ఆరోగ్య తెలంగాణే సీఎం లక్ష్యం
- డీఎంహెచ్ఓ కొండల్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం అత్యవసర సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. నల్లగొండ పట్టణంలో 8 టీంలతో ప్రతి వార్డులో 10 రోజులపాటు కంటి పరీక్షల నిర్వహణ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుండి జూన్ 27వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని ప్రజా ప్రతినిధులతో పాటు కౌన్సిల్ సభ్యులు, అధికారులు, కార్యక్రమంలో భాగస్వామి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభం రోజు పట్టణంలోని 5 వార్డులలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ సాధారణ నిధుల నుండి 5 లక్షల రూపాయను కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని వార్డులకు ఐదు లక్షల చొప్పున నిధులను కేటాయించినట్లు తెలిపారు.

అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ.కొండలరావు మాట్లాడుతూ...ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు. జీవిస్తూ రక్తదానం మరణిస్తూ నేత్రదానం అనే గొప్ప నినాదంతో సీఎం కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని, ఆయన అడుగుజాడల్లో మనమంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కేవలం 37 టీమ్‌లతో పరీక్షలు నిర్వహించారని, రాష్ట్ర ప్రభుత్వం నేడు ఆ సంఖ్యను 74 కు పెంచిందని పేర్కొన్నారు. ప్రతి టీంలో ఆరు నుండి పదిమంది సిబ్బంది ఉంటారని, వారికి వాహనాన్ని కూడా సమకరిస్తున్నట్లు తెలిపారు. గతంలో వైద్యశాఖకి పరిమితమైన కార్యక్రమం నేడు వైద్యశాఖతో పాటు మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలను కూడా రాష్ట్ర ప్రభుత్వం చేర్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి మాట్లాడుతూ కార్యక్రమానికి కావలసిన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సూర్యాపేట డీఎస్పీ నాగభూషణ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట స్థానిక ఎస్సై వై.ప్రసాద్, మద్దిరాల ఎస్సై వెంకన్న, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించొద్దని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని పట్టణంలోని కట్టకొమ్ము గూడెం రోడ్డు శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసులు సోమవారం ఆర్డీఓ ఎల్.కిషోర్‌కుమార్‌కు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డిలకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్ కారణంగా పలు రకాల అనారోగ్యాలకు గురవుతామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి సెల్ టవర్ నిర్మాణం ఆపివేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాండు రంగారావు, కృష్ణమూర్తి, సత్యనారాయణ ఉన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 18 నుండి 21 జూన్ వరకు ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకొని దిగ్విజయం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ అధికారులు,మెప్మా ఆర్పీలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు ప్రతివార్డులో కంటి సమస్యతో బాధపడుతున్న వారిని డోర్ టూ డోర్ సర్వే ద్వారా గుర్తించాలన్నారు.వారిని కంటి వెలుగు క్యాంపులకు తీసుకెళ్లి కంటి పరీక్షలు నిర్వహించాలని కోరారు. పట్టణంలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి వారికీ కావాల్సిన కంటి వైద్య సేవలు అందించే విధంగా తోడ్పడాలన్నారు. మున్సిపల్ కమీషనర్ పి.రామానుజులరెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి విధులు కేటాయించిన ఆర్పీలు సర్వే సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు.వార్డు అధికారులు తమ వార్డ్‌లలో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ ప్రకారం తేదీలలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమంపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 40 వార్డ్ కౌన్సిలర్ తాహెర్, అర్బన్ హెల్త్ డాక్టర్లు రమ్యరెడ్డి, శ్రీకాంత్,మున్సిపల్ మేనేజర్ మున్వర్ అలీ ,డీఎంఎస్ రమేశ్‌నాయక్, ఆర్పీలు, వార్డు అధికారులు పాల్గొన్నారు.



అణగారిన వర్గాల ఆశాజ్యోతి నోములనర్సింహయ్య

- ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తియాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



అణగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.సోమవారం నోముల నర్సింహయ్య 67వ జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లాకేంద్రంలోని గాయత్రి నర్సింగ్ హోం కాసరాబాదలోని బధిరుల పాఠశాలలో పండ్లు,మిఠాయిలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన పాలెంలో జన్మించిన నర్సింహయ్య ఉన్నత చదువును అభ్యసించి రాజకీయాల్లో రెండుసార్లు ఎంపీపీగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన నర్సింహయ్యయాదవ్ తన రాజకీయ జీవితంలో పేద బడుగు బలహీనవర్గాల తరపున అండగా నిలిచారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు, వైయస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత మూడవ లీడర్‌గా నర్సింహయ్య పేరు తెచ్చుకున్నాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అసెంబ్లీలో ప్రజల తరపున తన గొంతుకను వినిపించేవారని, ప్రస్తుతం ఆయన వారసత్వాన్ని ఆయన కుమారుడైన నోముల భగత్ కొనసాగిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రియాదవ్,సీహెచ్.రామారావు, నిరంజన్, మహేష్, రాజేష్, లింగయ్య, ఆంజనేయులు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సైదానాయక్ సేవలు అభినందనీయం

- మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



గిరిజనుల అభ్యున్నతికై సమాజాన్ని తన వంతుగా చైతన్య పరచేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ..అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న సైదానాయక్ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మాజీ సర్పంచ్ పారా సీతయ్య నివాసంలో పారా సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో సైదానాయక్‌ను శాలువా, పూలబొకెలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కోదాడ ప్రాంతం నుండి విద్యా, విజ్ఞానం, సామాజిక సేవా కార్యక్రమల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలందిస్తూ మానవతను చాటుకొని స్పూర్తిదాయకంగా నిలిచినందుకుగాను మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు న్యూఢిల్లీ వారిచే ఈనెల 9న డాక్టరేట్ పొందడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, షేక్ బషీర్, తోట శ్రీను, బల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, ఎలగందుల నరసయ్య, గార్లపాటి వీరారెడ్డి, సైదులు, బాగ్దాద్, సన్నీరు మురళి, వాడపల్లి స్టాలిన్, గోవిందు, చింతలపాటి శేఖర్, వెంకటరావు, దాసు, గోపి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐగా రాంబాబు



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన రాంబాబు ట్రాఫిక్ ఎస్ఐగా సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అలా నడిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



2023-2024 సంవత్సరానికి గాను ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గండూరి కృపాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా పూర్తి స్థాయిలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూదన్, శింగిరికొండ ప్రదీప్‌కుమార్, ఫఫీ, ప్రధానకార్యదర్శిగా యలగందుల సుదర్శన్, సహాయ కార్యదర్శిగా దూలం నగేష్ , సంయుక్త కార్యదర్శులుగా బొమ్మగాని సైదులు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అనంతుల రాజేశ్వర్,పీఆర్వోగా పావని యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎలక్షన్ ఆఫీసర్లుగా మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగా వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్‌లు వ్యవహరించారు.ఈ ఎన్నికలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని ద్రాక్షారామం క్షేత్రంలో నిర్వహించారు. ఎన్నికైన వారందరికీ జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ మోసాలను,ఆన్‌లైన్ మోసాలను గ్రహించాలి

- పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి 12 ఫిర్యాదులొచ్చాయి
- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట



అంతర్జాల, సైబర్‌మోసాలను గుర్తించి జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నేటి కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 12 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారితో మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.సమస్యలపై త్వరగా చర్యలు తీసుకుని భరోసా కల్పించాలన్నారు.ప్రజలు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు ఇతరులకు చెప్పవద్దని పేర్కొన్నారు. ప్రజలు అపరిచితుల నుండి జాగ్రత్తగా ఉండాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కార్ల లక్ష్మయ్య ఇటీవల పత్తి లోడు వేస్తుండగా బొలేరో వాహనం నుండి జారిపడి చేయి విరగడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న అతన్ని సోమవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం పరామర్శించారు.రూ.10 వేల ఆర్థికసాయాన్ని సర్పంచ్, పీఏసీఎస్ చైర్మెన్ కనకటిసునీత వెంకన్న అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ కమిటీ చైర్మెన్ కనకటి పళ్ళవెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, ఆకుల రామళ్ళు, కాట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

తుంగతుర్తి :విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడికి గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటన మండలకేంద్రంలోప్రయివేట్‌లో పాఠశాలలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మండలకేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల కొన్ని రోజులుగా అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో అట్టి విద్యార్థినులు తల్లిదండ్రులకు తెలపడంతో పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని నిలదీశారు ఈ మేరకు ఆగ్రహంతో ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలోనే ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి ఉపాధ్యాయుడిని పాఠశాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఆదాయం

- కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేసి రైతులు ఆదాయం పొందాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు.సోమవారం హార్టికల్చర్ క్యాలెండర్‌ను సూర్యాపేట కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటలను తక్కువ సమయంలో ఎక్కువ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు.ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ ఎస్.మోహన్ రావు ,జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, డీపీఆర్ఓ ఎ.రమేశ్‌కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్,స్త్రీ సంక్షేమ అధికారిణి జ్యోతిపద్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు మిషన్ భగీరథ సమస్యలు ఉన్నాయని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ప్రతి సమావేశంలో విద్యుత్, తాగునీటి సమస్యలపై చర్చిస్తున్న అధికారులు స్పందించడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. రాబోవు వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్, తాగునీటి సరఫరా ప్రజలకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సభకు హాజరుకాని అధికారులపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరింపబడతాయన్నారు.గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుద్యపనులు నిర్వహించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.ఈ మేరకు వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలు గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయానికి 12 గంటల నిరంతర విద్యుత్ రావడం లేదని విద్యుత్ ఏఈని అడిగారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా అడ్డగిరి రవికుమార్,కార్యదర్శిగా వంగవీటి రామకృష్ణ,కోశాధికారిగా స్వామి గోపితో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో అయిత రామకృష్ణ, సూర్యాపేట గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఓరి వెంకయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు,వి.హనుమంతరావు, పొలిశెట్టి లక్ష్మీనర్సింహారావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, నామ వెంకటేశ్వర్లు, కందికొండ నర్సింహారావు, నీరుమళ్ళ నర్సింహారావు, రేపాల వెంకటేశ్వర్లు, కృష్ణ ఇతరులు పాల్గొన్నారు

13,14వ తేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



ఈనెల 13 ,14 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.మహాసభలలో కేరళ ఎమ్మెల్యే కె.కె శైలజ, ప్రొఫెసర్ నాగేశ్వర్,ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం అనేక దఫాలుగా పోరాడింది యూటీఎఫ్ మాత్రమేనన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పదోన్నతులు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణభారతి, కోశాధికారి జి.వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సయ్యద్, జిల్లా కార్యదర్శులు, బండి పాపిరెడ్డి, బి.ఆడమ్, పల్లె.అనిల్‌కుమార్, జె.క్రాంతి ప్రభ, డి.లాలూ,చిలక.రమేష్,వై.లింగయ్య,బి.ఆనంద్,పి.కర్నాకర్‌రెడ్డి, బి.రమేష్, ఎన్.సైదా, ఏలే.శీనయ్య,దామళ్ళ.నరేందర్,రమావత్.రమేష్,ఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కూలీ రేట్లు పెంచాలని వినతి



నవతెలంగాణ-హుజూర్‌గర్

హమాలీల కూలీలు పెంచాలని సోమవారం రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావుకు,గౌరవాధ్యక్షుడు గజ్జి ప్రభాకర్‌కు హమాలీల సంఘం గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న రేట్లు కనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలన్నారు. గతంలో కంటే హమాలీల జీవన పరిస్థితి నేడు దుర్భరంగా మారిందన్నారు.రైస్‌మిల్లులో సంవత్సర మొత్తం కూడా పనులు దొరకడం లేదన్నారు లేదన్నారు.బయటి పనులకు వెళ్లలేక,రైస్‌మిల్లులో పనులు దొరకక హమాలీలు పస్తులుఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 40 రోజులు గడుస్తున్నందున నూతన అగ్రిమెంట్ ప్రకారం యాజమాన్యం పెంచాలన్నారు. గతంలో కంటే 50 శాతం మిర్యాలగూడ పట్టణంలో అమలవుతున్న రేట్లు ఇక్కడ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ట్రాక్టర్ ప్రతిబస్తాకు రెండున్నర రూపాయలు ఇవ్వాలని కోరారు. బోనస్ ప్రస్తుతం కంటే మేస్త్రీకి రూ.500, ముఠా సభ్యుడికి రూ.250 అదనంగా ఇవ్వాలన్నారు.ఐకేపీ ట్రాక్టర్ ధాన్యం దిగుమతికి రూ.200 ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పోతనబోయిన గురువయ్య, ప్రధాన కార్యదర్శి కాకి అజయ్, ఉపాధ్యక్షుడు మన్నెం నాగేశ్వరరావు, వీరబాబు, చిన్ననాగేశ్వర్‌రావు, ప్రభాకర్, కేశవ్,పటేల్,రాజు, మధుకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకవీడు



మండలంలో తమతో పాటు వృత్తిలో కొనసాగుతూ ప్రాణాలు కోల్పోయిన ఓ స్నేహితుని కుటుంబానికి, ఆర్ఎంపీలు అండగా నిలిచారు.గుడిగుంట్లపాలెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ సైదులు అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు.నేరేడుచర్ల, ,పాలకవీడు మండలాల ఆర్ఎంపీ వైద్యుల సంఘాలు సమకూర్చిన డబ్బును సైదులు భార్య నాగమణికి అందించారు.తోటి స్నేహితున్ని కోల్పోవడం పట్ల విచారణ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, మండల కన్వీనర్ వెంకన్న, అధ్యక్షులు ఉపేంద్ర ప్రసాద్, పిచ్చయ్య, శ్రీను, సైదావలి,.జానయ్య, బాబు, లింగయ్య, సైదులు,శ్రీనివాసచారి, శ్రీనివాస్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

అసంతృప్తితో రగిలిపోతున్న సర్పంచులు...?

- చేసిన పనులకు బిల్లులు రాక సతమతమవుతున్న వైనం
- ఇతర పార్టీల వైపు తొంగిచూపు?

నవతెలంగాణ-చివ్వెంల

అధికార పార్టీకి బీఆర్ఎస్) చెందిన సర్పంచులు తమ గ్రామాలను అభివృద్ధి చేయాలని పరితపించి అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టారు.బిల్లులు రాక ఆర్థికంగా మరింత చితికిపోతున్నామని అసంతృప్తితో రగిలిపోతున్నారు.మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా 29మంది అధికార పార్టీ సర్పంచులే కావడంతో దిక్కుతోచని స్థితిలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అధికార పార్టీలో ఉండి ఇతరులకు చెప్పుకోలేక మదన పడిపోతున్నారు.గ్రామ పంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి పనులు, చేపట్టి సుమారు పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.10 నుంచి రూ. 20 లక్షల బిల్లులు, చిన్న గ్రామ పంచాయతీలకు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉన్నదని తెలుస్తుంది.అధికార పార్టీలో ఉండి బయటికి చెప్పుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక గ్రామ పంచాయతీలలో నూతన పనులు చేపట్టలేక తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సర్పంచులు సతమతవుతున్నారు.

ఇతరపార్టీలో నాయకులతో మంతనాలు?

మండలంలోని సుమారు 8 నుంచి పది మంది వరకు ఇతర పార్టీ నాయకులతో మంతనాలు చేసి అదును కోసం ఎదురుచూస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ముందస్తు ఎన్నికలు వస్తే ఏ పార్టీ అధికారం చేపడుతుందో చూసి, స్థానికంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా ఉంటే ఆ పార్టీలోకి వెళ్దామని మరికొంత మంది సర్పంచులు చూస్తున్న పరిస్థితి ఉంది.పార్టీ మారితే రావాల్సిన బిల్లుల విషయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందేమోన్న అనుమానాలతో సర్పంచులు అవకాశం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

చాపకింద నీరు లాగా గ్రామాల్లో విస్తరిస్తున్న పార్టీలు

అధికార బీఆర్ఎస్ తెలంగాణ వాదంతో ప్రజలను వేగం అధికారం చేపట్టిన ఎలాంటి ప్రయోజనం చేకూరలేదనేది ఆరోపణ.ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మండలంలో ఒక రైతుకు కూడా ఇవ్వకపోవడం, యువతకు నిరుద్యోగభృతి ఇస్తానని చెప్పి వాగ్దానం చేసి ఏండ్లు గడుస్తున్నా ఎవరికీ నిరుద్యోగ భృతి రాకపోవడం లేదు. ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పి స్వయంగా విద్యుత్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న యోజకవర్గంలోని మండలం అయినప్పటికీ తండాలలో, దళితుల వద్ద విద్యుత్ బిల్లు ముక్కుపిండి వసూలు చేస్తుండడంతో ప్రజలు అసమ్మతితో ఉన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి 8 ఏండ్లవుతున్నా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడమే కాకుండా, రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ ఇవ్వకపోవడం పట్ల గ్రామాలలో చాపకింద నీరు లాగా ఇతర పార్టీల నాయకులు అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ మండలంలోని అధికార పార్టీ అసమ్మతి నాయకులతో రహస్య మంత్రాలు జరుపుతున్నారు.పార్టీల నుంచి అధికార పార్టీలో ఆయా పార్టీల నాయకులను సొంతగూటికి చేర్చుకునే పనిలో నాయకులు నిమగ్నమైనట్లు గుసగుసలు వినవస్తున్నాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న సర్పంచుల బాధలను తీర్చడానికి వారికి నిధులు మంజూరు చేయించి ఇతర పార్టీలోకి వెళ్లకుండా వారిని అడ్డుకట్ట వేస్తారా.. లేదా అనే ఎదురు చూడాల్సిందే.

కళాత్మకతను వెలికి తీయాలి

నవతెలంగాణ-భువనగిరి

యువతలో కళలను, సంప్రదాయలను వెలికితీసి ప్రోత్సహించాలని నవభారత కళాశాల కరస్పాండెంట్ సుకుమార్, ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ తెలిపారు.సోమవారం నవభారత కళాశాలలో సంక్రాంతి పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



సైబర్‌నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎన్.వెంకన్న అన్నారు.రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై కళాబృందం అవగాహన కల్పించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మీ చుట్టుపక్కల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 108లకు, అత్యవసర పరిస్థితిలో 100, డయల్ కాల్ చేయాలని, తెలియని వ్యక్తిలు సంచరించినట్టయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, షీటీమ్స్, బాల్యవివాహాలు, బాలకార్మికులు, విషయాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది కృష్ణ, శ్రవణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని కదిరేనిగూడెం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పైళ్ల సత్యనారాయణరెడ్డి,సర్పంచ్ వేములపాండు, ఉపసర్పంచ్ పాశం నర్సింహ, వార్డుసభ్యులు వేములవిఠల్, రాంపల్లి కృష్ణకుమార్, పన్నాల పుష్ప,కోమటిరెడ్డి బుచ్చమ్మ, రాంపల్లి సాయమ్మ కోఆప్షన్‌సభ్యులు జెట్ట నరేందర్, వేముల యాదగిరి పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వపథకాలు అందించాలి

నవతెలంగాణ-వలిగొండ

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులకు అందించాలని సుంకిశాల గ్రామానికి చెందిన గాడి పెళ్లిశేఖర్ తెలిపారు.సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కార్యాలయంలో చెక్కు అందుకున్నారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నాలుగునెలల కింద తన చెక్కు తమ బీఆర్ఎస్ గ్రామ నాయకుని వద్దకు చేరిందన్నారు.బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తిని కానందున చెక్కును మూడు నెలలు కాల పరిమితి ముగిసే వరకు అందివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు హైదరాబాదులో సీఎంఆర్ఎఫ్ ముఖ్య కార్యాలయ బూర్గుల రామకృష్ణారావు భవన్‌కు వెళ్లి తాను చెక్కును పొందానని తెలిపారు.తనకు చెక్కు ఇప్పించేందుకు సహకరించిన పైళ్ల ఆనంద్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎల్లగిరి గ్రామసర్పంచ్ రెక్కల ఇందిరా సత్తిరెడ్డి కోరారు.దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం ఎల్లాగిరి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. చౌటుప్పల్ మండల పశు వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ యాజమాన్యం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ, విద్యా, వైద్యం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ పశుసంపద పెంచడం కోసం పశు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివిస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, రైతులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ కోర్టులో ఏడు నెలలుగా జడ్జి లేకపోవడంతో న్యాయ సేవలందడం లేదని, వెంటనే జడ్జి పోస్టులను భర్తీ చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి కోరారు.యూనియన్ నుండి ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్లను చౌటుప్పల్ కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ కోర్టులో జడ్జి లేకపోవడంతో కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. వారిపై పెడుతున్న అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, ఎస్ఆర్.భిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, న్యాయవాదులు మక్తాల నర్సింహ, శ్రీకాంత్, యనమల్ల నాగరాజు, అవ్వారు చేతన్‌కుమార్, శంకర్, జంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగేండ్లుగా ఆగిపోయిన అభివృద్ధి పనులను మళ్ళీ ఎమ్మెల్యేగా మొదలు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మండలంలోని గుజ్జ గ్రామంలో రూ.65 లక్షలు,మల్లారెడ్డిగూడంలో రూ.35లక్షలు, అల్లందేవిచెర్వులో రూ.55 లక్షలు,కోతులాపురంలో రూ.35 లక్షలు, చిమిర్యాలలో రూ.60 లక్షలు, కంకణాలగూడెంలో రూ.55 లక్షలు, మహ్మదాబాద్‌లో రూ. 25లక్షలతో సీసీరోడ్లు,మురికికాలువల నిర్మాణం,గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అంతకుముందు పలు గ్రామాలలో బీఆర్ఎస్ జెండావిష్కరణ చేశారు.శేరిగూడెం,కంకణాలగూడెం గ్రామాలలో వాటర్‌ఫిల్టర్‌లను ప్రారంభించారు.రూ.400 కోట్లతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందన్నారు.కేంద్రంలోని బీజేపీ మాటల ప్రభుత్వం అన్నారు.కానీ బీఆర్ఎస్ మాత్రం చేతల ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎర్రజెండా నీడలో పనిచేసిన వారికి చిరస్థాయిగా గుర్తింపు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎర్రజెండా నీడలో పనిచేసిన వారికి ప్రజల్లో చిరస్థాయిగా గుర్తింపు ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో గుండెబోయిన అయిలయ్య, అనసూయ దంపతుల సంస్మరణ సభ వారి కుమారుడు గుండెబోయిన రమేశ్‌యాదవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నూతనంగా నిర్మించిన అయిలయ్య, అనసూయల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆవిష్కరించారు.అదే విధంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సభలో జహంగీర్ మాట్లాడారు. అయిలయ్య సీపీఐ(ఎం)లో పనిచేసి, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు. సీపీఐ(ఎం) బలోపేతానికి ఎనలేని కృషిచేశారని పేర్కొన్నారు.ఆయన మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పేదలకు అండ ఎర్రజెండా అన్నారు. అయిలయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ప్రకృతి వనంప్రసాద్, బస్వరాజ్, గుండెబోయిన అయోధ్యయాదవ్, గుర్రం వెంకట్‌రెడ్డి, ఆకుల ధర్మయ్య, గోపనబోయిన జంగయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల దాసు, ఎమ్‌డి.ఖయ్యూమ్, దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఆకాశ్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, డాక్టర్ శివప్రసాద్‌యాదవ్, చిలుకని మల్లేశం, నల్ల లింగయ్య, తొర్పునూరి మల్లేశం, బచ్చనగోని గిరి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జహంగీర్,తదితరులు



కమ్యూనిస్టులకు పోరాటాలే ఆభరణాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే కమ్యూనిస్టులకు ఆభరణం లాంటిదని, సమస్య ఉన్నప్రతిచోట కమ్యూనిస్టులు ఉండాల్సిందేనని ప్రజలు కోరుకుంటారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.సోమవారం స్థానిక సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు సృష్టించే బీజేపీని గ్రామీణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలమధ్య వైరుధ్యాలు పెంచుతూ మతం పేరుతో రాష్ట్రంలో బీజేపీ మత రాజకీయాలకు పూను కుంటుందన్నారు.బెంగాల్ తరహాలో రాష్ట్ర ఎన్నికల్లో లబ్ది పొందేందుకు యత్నిస్తుందని విమర్శించారు.నిజామాబాద్ జిల్లాలో వినాయకచందా ఇవ్వనందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి చేసి రాజ్యాంగ విలువల్ని, భావప్రకటన స్వేచ్ఛను నిర్వీర్యం చేస్తుందన్నారు. సాయుధ పోరాట వారసత్వం కలిగిన తెలంగాణలో బిజెపికి చోటు లేదని అన్నారు. మతం పేరుతో గ్రామాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీని గ్రామీణ ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.బీజేపీ మత, ఆర్థిక, ప్రజా వ్యతిరేక విధానాలపై గడప గడపకూ వెళ్ళి ప్రజలకు అర్థం చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గసభ్యులు బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయబాస్కర్, బడుగు రమేష్, యండి రషీద్, వేముల సైదులు, పులిభిక్షం, అంబటి మల్లారెడ్డి, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుద్దాలను మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-గుండాల

స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర కలిగిన సుద్దాల గ్రామాన్ని నూతన మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పరిపాలనా సౌకర్యార్థం పలుగ్రామాలను నూతన మండలాలుగా ప్రకటించిన విధంగా సుద్దాల, బ్రాహ్మణపల్లి,సీతారాంపురం,వెల్మజాల,కొమ్మాయిపల్లి,బురుజుబావి,అనంతారం(పరిధిలోని కిషన్ గూడెం),తేర్యాల,పల్లేపహాడ్,పోతిరెడ్డిపల్లి,పారుపల్లి,సారగండ్లగూడెం 12 గ్రామ పంచాయతీలను కలిపి నూతన మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.సుద్దాలను మండలకేంద్రంగా తీర్చిదిద్దినట్టయితే మోత్కూర్,ఆత్మకూరు, మోటకొండూర్ ,గుండాల మండలాలకు కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అఖిలపక్షం అధ్యక్షులు బత్తిని ఐలయ్య, ఐఎన్టీయుసీ స్టేట్ సెక్రెటరీ బత్తిని అర్జున్‌గౌడ్,అఖిలపక్షాల నాయకులు సుద్దాల ప్రభాకర్ తేజ,గడ్డమీది పాండరి గౌడ్,మండల పోరాటసాధన సమితి అధ్యక్షులు గూడ మధుసూదన్‌గౌడ్,దంతూరి మల్లయ్య,సర్పంచులు గూడ ఉపేంద్ర రవీందర్,బండారి సంధ్య శ్రీనివాస్,సంగి బాలకృష్ణ, ఎంపీటీసీలు పాయిలి కవిత శ్రీనివాస్,సంగి అలివేలు వెంకటాద్రి,పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడ రాజబోస్ తదితరులు పాల్గొన్నారు.





327 యూనియన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

327 యూనియన్ ఐఎన్‌టీయూసీ 2023 డైరీని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, సీఎండీ రఘుమారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఇనుగుల శ్రీధర్, కంపెనీ అధ్యక్షులు కార్యదర్శులు సురేష్‌కుమార్, భూపాల్‌రెడ్డి 327యాదాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ఐలయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రితో మాట్లాడి 2022 ఇవ్వాల్సిన పీఆర్సీపై త్వరలో నిర్ణయం తీసుకుంటానన్నారు.వేతనాలు ఆలస్యం కావడానికి బొగ్గు ధర ,ట్రాన్స్‌పోర్టు ఖర్చులు పెరగడం వల్ల సంస్థపై చాలా భారం పడుతుందన్నారు.భూగర్భ జలాలు పెరిగినందువల్ల వ్యవసాయ పంపు సెట్ల వల్ల విద్యుత్ వినియోగం చాలా పెరిగిందన్నారు.ఫీల్డ్‌లో పని చేసే ఓఎం, స్టాఫ్ ప్రమాదాలతో చనిపోతున్నారని,కచ్చితంగా భద్రతాప్రమాణాలు పాటించాలన్నారు. వినియోగదారుడు సంస్థకు చాలా ముఖ్యుడని వారికి సేవలందించడంలో ముందుండాలన్నారు.కొత్తగా ప్రవేశపెట్టిన సాసా వల్ల సంస్థకు అదనంగా రూ.కోటి ఆదాయం చేకూరిందన్నారు.ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికునికి బతకడానికి మినిమం వేజ్ ఉండాలన్నారు.అది లేనప్పుడు ఆ సంస్థ ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనన్నారు.సంస్థ లాభనష్టాలకు కార్మికుడు బాధ్యుడు కాదని,అది యాజమాన్యం తీసుకొనే పాలసీలపైనే ఆధారపడి ఉంటదన్నాన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీనాథ్, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, డివిజన్ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, కార్యదర్శి నర్సింగరావు, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

18న వ్యకాస జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 18వ తేదీన వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలోని ఎంఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్‌షాప్‌ను జిల్లా, మండల కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.సోమవారం ఆ సంఘం మండల నాయకత్వంతో కలిసి ఈనెల 18న నిర్వహించబోవు జిల్లా వర్క్‌షాప్, ఎంఎంఎస్ ఫంక్షన్‌హాల్, టేకుల సోమారంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటంతో సామాన్య ప్రజల, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, రైతుల జీవన ప్రమాణాలపై దాడి జరుగుందని ఆందోళన వ్యక్తం చేశారు.సంపదను సృష్టిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక, కార్మికుల, శ్రామికుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర నిర్ణయించి అమలు చేయాలని కోరారు.ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం, విద్యుత్ సవరణ చట్టం 2022, నూతన విద్యా విధానం, ఎంవీ.యాక్టు 2019ను వ్యతిరేకిస్తూ 2023 ఏప్రిల్ 5 ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చలో పార్లమెంట్ కార్యక్రమంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి చట్ట పరిరక్షణ కోసం, 200 రోజుల పని దినాల కోసం, కనీస కూలీ 600 రూపాయల అమలు కోసం, ప్రతి పేద కుటుంబానికి మూడెకరాల భూమి కోసం, ఇల్లు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల కోసం జిల్లా వ్యాప్తంగా మూడు నెలల పాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలను రూపొందించడానికి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని తెలిపారు.వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లోని సంఘం మండల కమిటీ సభ్యులు, పట్టణ ,జిల్లా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి కల్యూరి రామచంద్రం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బలింగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి, మండల కమిటీ సభ్యులు దండం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేనేత పరిశ్రమ రక్షణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండ

చేనేత పరిశ్రమ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు.సోమవారం మండలకేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు పొద్దంతా పనిచేసిన పూటగడవని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారన్నారు.వారిని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు.కేంద్ర ప్రభుత్వం నూలు, రంగులు రసానాలపై, బట్టలపై విధించిన జీఎస్టీతో చేనేతరంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు.చేనేతపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.గతంలో ఉన్న ఐసీఐసీఐలోంబార్డ్, హెల్త్ కార్డులు, హౌజ్ కం వర్క్‌షెడ్ లాంటి సంక్షేమపథకాలతో పాటు, రద్దు చేసిన చేనేత సంక్షేమబోర్డును కూడా కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు.ఎందరో చేనేత కార్మికులు ఇంటి స్థలం, ఇండ్లు లేక , అద్దె ఇండ్లలో ఉంటూ, మాస్టర్ వీవర్స్ షెడ్లలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారికి, రాష్ట్ర ప్రభుత్వం స్థలంలో పాటు, మగ్గం నేసుకోవడానికి వర్క్‌షెడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.జియోట్యాగ్ నెంబర్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏడాదికి రూ.30 వేలు, రైతుబంధు మాదిరిగా చేనేతబంధు అమలుచేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన చేనేత బీమా వయస్సుతో నిమిత్తం లేకుండా కార్మికులందరికీ వర్తింపజేయాలని కోరారు.చేనేత వ్యక్తిగత రుణాలు పూర్తిగా రద్దు చేయాలని, నూలుపై ఇస్తున్న సబ్సిడీని 4 కేజీల నుండి 6 కేజీలకు పెంచాలని, సబ్సిడీని ప్రతినెలా కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేతకార్మిక సంఘం జిల్లా కోశాధికారి ఏలే కృష్ణ, చేనేత కార్మికసంఘం జిల్లా నాయకులు గర్దాసు నర్సింహ, ఆటిపాములకుమార్, తదితరులు పాల్గొన్నారు.





జిల్లాలో కమ్యూనిటీ హాళ్లు,అంబేద్కర్ భవన నిర్మాణాల పనులను చేపట్టాలి

- ఆదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలో కమ్యూనిటీ హాళ్లు, అంబేద్కర్ భవన నిర్మాణాలకు సంబంధించిన పనులు త్వరగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు.సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, తహసిల్దారులతో జిల్లాలో 16 కోట్ల 70 లక్షల నిధులతో చేపట్టే 124 కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవన నిర్మాణాలకు సంబంధించిన పనులను ఆయన సమీక్షించారు. ఇప్పటివరకు 12 కమ్యూనిటీ హాల్స్ పనులు పూర్తి అయ్యాయని, 23 కమ్యూనిటీ హాల్స్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.మిగిలిన వాటి పనులను త్వరగా చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.వి.భూపాల్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, పంచాయతీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తా

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో సమీపంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయఅభివృద్ధికి సహకారం అందిస్తానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆ ఆలయంలో మహాపడిపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ ప్రత్యేకపూజలు నిర్వహించారు.గోధుమగడ్డ పద్మ-జలందర్‌రెడ్డి దంపతులు ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నం వడ్డించారు.అనంతరం మాట్లాడుతూ ఇంద్రపాలనగరం గ్రామం సమీపంలో ఆహారకరమైన వాతావరణంలో గుట్టపైన అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఆలయానికి కావాల్సిన అన్ని సదుపాయాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని ఆయన సందర్భంగా తెలిపారు. కావాల్సిన నిర్మాణాలను కూడా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు మందడి శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, పున్నం రమేష్, మిర్యాల మల్లేష్, జంగయ్య యాదవ్, గురజాల అంజిరెడ్డి, రమేష్, రాజు, కిషోర్, దశరథ, మహేష్, బండ లింగస్వామి పాల్గొన్నారు.





ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ పమేలాసత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 38 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఈ ఫిర్యాదులలో రెవెన్యూ 28, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, జిల్లా పంచాయతీ అధికారి 3, విద్యుత్ శాఖ, యాదిగిరిగుట్ట మున్సిపాలిటీ, చౌటుప్పల్ ఎంపీడీవో కార్యాలయం, జిల్లా విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎంవీ.భూపాల్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైకుంఠధామం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని టేకులసోమారం గ్రామంలో సర్పంచ్ చేగూరి భిక్షపతి చేతుల మీదుగా గ్రామ వైకుంఠధామాన్ని ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప అజ్ మలన్ బాబా, వార్డు సభ్యులు చేగూరి యాదయ్య, చేగూరి దీప, చేగూరి పవిత్ర టెక్నికల్ అసిస్టెంట్ హరికృష్ణ,పంచాయతీ సెక్రెటరీ సాయికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రగతిభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ అవలంబిస్తున్న విధానాలు, ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు శాపంగా మారాయని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రగతి భవన్ ముట్టడికి తరలి వెళ్తున్న యూత్ కాంగ్రెస్ బృందాన్ని ఎస్ఐ ఎండి ఇంద్రీస్అలీ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు.,ప్రిలిమ్స్ పరీక్షలో తప్పులు దొర్లినాయని, ఒక ప్రశ్నకు రెండు మూడు సమాధానాలు ఉన్నాయని, అభ్యర్థులుచెప్పడం జరిగిందని, న్యాయస్థానం అభ్యర్థులకు మార్కులు కలపమని బోర్డుకు చెప్పినా, న్యాయస్థానం తీర్పునే గౌరవించని బోర్డు ఉందని ఎన్ఎస్యూఐ నాయకులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కలకుంట్ల లోకేష్ మాట్లాడుతూ నిబంధనలు తొలగించి పాత పద్ధతులను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల్ వైస్ ప్రెసిడెంట్ బిసాకిరణ్,వారిమట్ల లక్ష్మణ్, ఎన్ఎస్యూఐ మండలఅధ్యక్షులు సుంకరివిక్రమ్, టౌన్ వైస్ప్రెసిడెంట్ కాసుల భాస్కర్, మక్బూద్, జలీల్, జన్మర్క్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్‌షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన బద్దుల నర్సయ్య వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి కరెంట్‌షాక్‌తో ఎద్దు మృతి చెందింది.ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్‌గౌడ్, జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ గడ్డమీది పాండరిగౌడ్ కోరారు.

టీఆర్‌టీపీఏ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం ఎస్‌టీఓ కార్యాలయం ఆవరణలో, ఎస్‌టీఓ కట్ట శ్రీనివాస్ చేతుల మీదుగా టీఆర్టీపీఏ జిల్లా కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, పి.రాజయ్య, కె.సత్తయ్య, రామాలయ, యాకోబు, పోస్టుమాస్టర్ భూపాల్‌రెడ్డి ఎస్‌టీఓ,పోస్టాఫీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన బోళ్ళ ముత్తమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది.ఆమె భౌతికకాయాన్ని స్థానిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబసభ్యులకు రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, డైరెక్టర్ బచ్చు అంజమ్మ, మత్స్య మహిళా సొసైటీ ఉపాధ్యక్షులు రేపాక పోచమ్మ, సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు ఇస్తారి, ముదిరాజ్‌సంఘం యువ నాయకులు పిట్టల మణికంఠ, పిట్టల మహేష్, బచ్చాయాదగిరి పాల్గొన్నారు.

పెరికసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

గుండాల:మండలంలోని బ్రాహ్మణపల్లి, నూనెగూడెం,పాచిళ్ళ గ్రామాల్లో పురిగిరి క్షత్రియ జిల్లా పెరికసంఘం 2023నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా నాయకులు ఆవి ష్కరించారు.ఈకార్యక్రమంలో ఆ సంఘంజిల్లాఅధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కొమిరిశెట్టి నర్సింహులు,వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు అబ్బయ్య, నాయకులు కోట సుధాకర్,బండారి వెంకటేశం,కిషన్, దామోదర్, క్రిష్ణ, రవి, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

23లోపు దరఖాస్తు చేసుకోండి

భువనగిరిరూరల్ :రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా విదేశీ విశ్వ విద్యాలయాలలో పీజీ,పీహెచ్‌డీ ఉన్నత విద్య నభ్యసించిన విద్యార్థుల కోసం జనవరి 8వ తేదీ నుంచి 31 వరకు విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి పి.యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అప్లై చేసుకునే విద్యార్థులు వారి కుటుంబాన్ని రూ.5 లక్షల లోపు ఉన్నవారు అర్హులన్నారు. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు ఉపకార వేతనంతో పాటు విమానం ప్రయాణం ఖర్చులకు రూ.60 వేలిస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణ ఈపాస్. సీజీజీ గౌటు డాట్ ఇన్ ఆన్‌లైన్‌లో ఈనెల 23 సాయంత్రం 5 గంటలలోపు నమోదు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం రాయగిరిలో 950564004 సంప్రదించాలని కోరారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



పోలీస్ రిక్రూట్మెంట్ పాత పద్ధతులోనే జరగాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో ప్రగతిభవన్ వెళు న్నందున పోలీసులు అరెస్టు చేయడం సరికాదనీ ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొంతగొని అమరేందర్ అన్నారు.ఇలాంటి అనేక సమస్యల మీద రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు గగ్గోలు పెడుతుంటే రాష్ట్ర పోలీస్ వ్యవస్థ స్పందించకపోవడం దారుణం అన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాల పరిశీలన

భువనగిరిరూరల్ :మండలంలోని చందుపట్ల,కేసారం, రామచంద్రపురం, తుక్కాపురం గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను, స్థలాల నిర్మాణం పనులను ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు.క్రీడా ప్రాంగణాలతో పాటు నర్సరీ ఏర్పాట్లు, నర్సరీలో పెరుగుతున్న మొక్కలు, వాటి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బాలస్వామి, నర్సరీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'టెన్త్'పరీక్షలో చాయిస్‌ప్రశ్నలు పెంచాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లలో 30శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనంరాజు అన్నారు.సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న పదవ తరగతి పరీక్షలలో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానిం చదగ్గ విషయమన్నారు.ఆబ్జెక్టివ్ ప్రశ్నలు 2 మార్కులకు 3 మార్కుల ప్రశ్నలకు ఎలాంటి ఛాయిస్ ఇవ్వలేదన్నారు. వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని పెట్టారన్నారు.ఈ పద్ధతితో సిలబస్ మొత్తం ఒకే పేపర్ లో విద్యార్థులు రాయాలని సమయం సరిపోదని అన్నారు. ఇలా చేయడం మూలంగా విద్యార్థులు పరీక్ష అంటే కఠినంగా ఉంటుందని ఒత్తిడి గురైయే అవకాశం ఉందన్నారు.ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనా సమయంలో ఆన్ లైన్ లో సరిగ్గా డిజిటల్ విద్య అందుబాటులో లేని సమయంలో చదువుకోవడం మూలంగా సరైన అభ్యసన లేదన్నారు.ఈ పరిస్థితి దృష్ట్యా కనీసం ఛాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. ఉన్నత విద్యలో ఛాయిస్ ఉందన్నారు.ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి



పరీక్షలకు ఛాయిస్ ఇస్తున్న పదవ తరగతికి ఎందుకు ఈ నిబంధన పెట్టారో బోర్డు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఈ పరీక్ష షెడ్యూల్ ప్రతిరోజూ పరీక్ష ఉందని ఇది కూడా ఒత్తిడి పెంచుతుందన్నారు. ప్రతిరోజూ కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, జిల్లా ఉపాధ్యక్షుల ఎండి నేహల్, నాయకులు ఈర్ల రాహుల్, కార్తీక్ పాల్గొన్నారు.



బండ ప్రకాశ్‌ను కలిసిన సంజయ్‌బాబు

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాశ్‌ముదిరాజ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు కలిశారు.ఈ సందర్భంగా బండ ప్రకాశ్‌ను సన్మానించారు.మత్స్య సంరక్షణ చట్టం, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నూతన సొసైటీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరుచేసి, మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాశం రవితేజ, యాట రమేశ్, పాశం యుగంధర్, రాజేశ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-రామన్నపేట

విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా ఉద్యమించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి కోరారు.స్థానిక కేజే భవన్‌లో నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్ అధ్యక్షతన రైతుసంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతిఘటించాలన్నారు.పండించిన పంటకు గిట్టుబాటు ధరకై పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో చాలా లోపాలు ఉండడంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు.ధరణిలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. పంటరుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు.రుణాలు బాకీ ఉండడంతో వచ్చే రైతుబంధు డబ్బులను బ్యాంకర్లు అప్పు కింద జమ చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో రైతుసంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, కల్లూరి నగేష్, దోమలపల్లి నర్సింహ, కరకంటి మల్లయ్య, బొడిగె మల్లయ్య, వేముల సైదులు, ఎండి.రషీద్, తాళ్ళపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుని మృతి

నవతెలంగాణ-రాజపేట

మండలంలో బొందుగుల గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకుడు బండ కృష్ణయ్య సోమవారం మృతి చెందారు.గ్రామ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిగురుల లింగం,మాజీ మండల కార్యదర్శి జగదీపు రామస్వామి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ, దోరగాల సత్తయ్య, మధు ,ముక్క పోచయ్య, బాలయ్య, గుర్రాల నరసయ్య, దొర గళ్ళ ,బాలమల్లు, బసవరాజు ,వడ్డ నరసయ్య, బోదాసు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పట్టణ నిరుద్యోగ యువతీ యువకులకు స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థ ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించబడును ఆసక్తి గల అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానించడం సంస్థ నిర్వహిస్తున్న కోర్సులు ఎంఎస్ ఆఫీస్,సీ లాంగ్వేజ్ మూడు నెలలు కాల పరిమితి డిగ్రీ పాస్. బేసిక్ కంప్యూటర్స్. రెండు నెలలు ఇంటర్మీడియట్ పాస్ 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని స్వామి రామనందా తీర్థ గ్రామీణ సంస్థ.డైరెక్టర్ లక్ష్మీ కోరారు.ఒరిజినల్ సర్టిఫికెట్స్ జీరాక్స్ సెట్టు పాస్‌ఫొటోలు, ఆధార్ కార్డు జనవరి 23 సోమవారం ఉదయం 10 గంటలకు సంస్థలో హాజరు కావాలని పేర్కొన్నారు. హాస్టల్ వసతి, ఫీజు 2000 రూపాయలు నెలకు, ఎంపిక కాబడిన అభ్యర్థులు రూపాయలు 350 కోర్సు మెటీరియల్‌కు చెల్లించాలని కోరారు.పూర్తి వివరాలకు 9133908000. 9133908111 సంప్రదించాలన్నారు.

రైతు రుణమాఫీ ఎప్పుడో..?

నవతెలంగాణ-ఆలేరు రూరల్

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేయలేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మండిపడ్డారు.సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సీఎం కేసీఆర్ ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నమాట ఏమైందని ప్రశ్నించారు రోజులు గడుస్తున్నాయి తప్ప రైతుకు రుణమాఫీ కావడం లేదని తెలిపారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని పేర్కొన్నారు ముందు ముందు రైతులను ఓట్లు అడగడానికి ఏ మొహం పెట్టుకొని వస్తారని తెలిపారు.

విద్యార్థులు,యువకులకు క్రీడాసామగ్రి పంపిణీ

గుండాల:మండలంలోని సీతారాంపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులు,యువకులకు క్రికెట్,వాలీబాల్,షటిల్ కిట్లను యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం క్రీడా సామగ్రి పంపిణీ చేసిన మొగిలిపాక రవిని యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి,జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గస్వామి, సౌజన్య, ఉపసర్పంచ్ పాలడుగు మల్లేష్,బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు మాటూరి కాశయ్య,రైతు కోఆర్డినేటర్ దర్గా మల్లేష్,యూత్ అధ్యక్షుడు మల్లెపాక సురేష్,స్వామి,నర్సింహ్మ,సోమయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

12, 13వ తేదీలలో స్పెషల్ సదరన్ క్యాంపులు ఏర్పాటు

భువనగిరిరూరల్ :ఒకటి, రెండేండ్ల కాలపరిమితితో ఇవ్వబడిన సదరం సర్టిఫికెట్లు కాలపరిమితి ముగిసిన వారు, పెన్షన్ ఆగిపోయిన వారికి జనవరి 12, 13 తేదీలలో స్పెషల్ సదరం క్యాంపులు నిర్వహించనున్నట్టు డీఆర్డీఓ ఎం.ఉపేందర్‌రెడ్డి తెలిపారు. జనవరి 12వ తేదీన ఆర్థోపెడిక్ కంటికి సంబంధించిన వారికి, 13వ తేదీన ఆర్థోపెడిక్ మానసిక రుగ్మత సంబంధించిన వారికి, 11వ తారీఖున 11 గంటలకు మీసేవ కేంద్రంలో స్లాట్‌లు బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన వారు వారికి కేటాయించిన తేదీలలో ఏరియా హాస్పిటల్ భువనగిరిలో హాజరు కావాలని కోరారు.నూతన సదరన్ సర్టిఫికెట్లకు త్వరలో అనుమతి లభించనున్నట్టు తెలిపారు.

సంజీవరెడ్డికి స్వాగతం పలికిన జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేసిన ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డికి స్వాగతం పలికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల యొక్క చట్టాలను కాలరాస్తున్న దేశంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి గొప్ప నాయకుడు సంజీవరెడ్డి అన్నారు. జిల్లాలో కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనగాం ఉపేందర్‌రెడ్డి , పట్టణ అధ్యక్షుడు దండు నరేష్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు పసుపునుటి మురళి, నాయకులు పి.రాజిరెడ్డి, సిద్ధులు, పెంటయ్య, నరేష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పిట్టల బాలరాజు పాల్గొన్నారు.



నవతెలంగాణ

బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం శారజిపేట గ్రామానికి చెందిన దూడల యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, ఉపాధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు శివశంకర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో వచ్చే సమస్యలకు పరిష్కారం చూపాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల నియామకాల్లో వచ్చే సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, ఆలేరు పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రగతిభవన్ ముట్టడికి వెళ్తున్న డీవైఎఫ్ఐ నాయకులను పోలీసులు బస్టాండ్‌లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టులను ఆయన ఖండించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు లాంగ్ జంప్ ఈవెంట్స్ కొలతను 3.8 మీటర్స్ నుండి 4.0 మీటర్స్ కు పెంచడంతో వేలాది మంది ఉద్యోగ అర్హత కొల్పుతున్నారని, రన్నింగ్ కు సంబంధించి 800 మీటర్ల నుండి 1600 వరకు పెంచడంలాంటి ప్రభుత్వం కుట్ర పూరిత నిర్ణయాలు చేయడం తగదన్నారు.అరెస్టయిన వారిలో చెన్న రాజేష్, బోనగిరి గణేష్,గాడిపల్లి ప్రశాంత్, పాసికంటి ఉదయ్ ఉన్నారు.



అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి ఇండ్లు పంపిణీ చేయాలని కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చాడ రాజు డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని కొలనుపాకలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి ఇస్తామని చెప్పి కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే కేటాయిస్తున్నట్టుగా సమాచారం ఉందన్నారు.గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. గ్రామంలో పేదవారిగా నిర్ధారించిన వారికి పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఏదునూరి భాస్కర్, మామిడాల సాగర్,ఒగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని రాచకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఓసీఎన్ ప్రెస్టేజ్ వారు చేసిన లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని సర్పంచ్,కొంతమంది వార్డు సభ్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గ్రామ ప్రజలకు వర్తించాల్సిన భూమిని కాజేస్తున్నారని రాచకొండకు చెందిన కాత్రోతు రవీందర్ కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 84లో హైదరాబాద్‌కు చెందిన యెన్ ప్రెస్టేజ్ వారు లేఅవుట్ చేసినప్పుడు.గ్రామాభివృద్ధికి కోసం 10శాతం భూమిని కేటాయించి లేఅవుట్‌లో చూపించారన్నారు.కానీ ఆ స్థలంలో నిర్మించిన బోర్డులను తొలగించి మరొకచోట నాటి ఇదే గ్రామ పంచాయతీ స్థలమంటూ చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అందుకు సమగ్ర విచారణ జరిపించి గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలని కోరారు.

11న సీపీఐ(ఎం) మండల విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-గుండాల

సీపీఐ(ఎం) గుండాల మండల విస్తృతస్థాయి సమావేశం ఈనెల 11న ఉదయం 10-30 గంటలకు గ్రంథాలయ ఆవరణలో జరుగుతుందని ఆ పార్టీ మండలకార్యదర్శి మద్దెపురంరాజు,నాయకులు పోతరబోయినసత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్,కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో మండలపరిధిలోని ప్రధాన సమస్యలైన డబుల్ బెడ్ రూంఇండ్ల నిర్మాణం,ఆసరా పింఛన్లు,రేషన్ కార్డులు,విద్యుత్ లోవోల్టేజీ,అప్రకటిత కరెంటు కోతలు,రెండో విడత గొర్రెల పంపిణీ,విద్యా,వైద్య రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు మొదలైన సమస్యలపై చర్చించి రాబోయేకాలంలో వీటి అమలు కోసం ఆందోళన పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు, సభ్యులు,సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థి నాయకుల అరెస్టు అప్రజ్వామికం

నవతెలంగాణ-అర్వపల్లి

ఎస్సై, పోలీస్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించకుండా ఆ సమస్యను పరిష్కరించాలని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకుల అరెస్ట్ చేయడం ప్రజాస్వామికమని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో ఆయన్ను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



సర్పంచుల ధర్నాలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి

సర్పంచుల విధులు, నిధుల సమస్యలపై తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సోమవారం నిర్వహించిన సర్పంచుల శంఖారావం ధర్నా భువనగిరి మండలం నుండి సర్పంచులను పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నాకు హాజరయ్యారు.ఈసందర్భంగా తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలాన్ని ఏడాదిపాటు పొడిగిస్తామన్నారు.73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులకు కాంగ్రెస్‌రాజీవ్ గాంధీ కల్పించిన హక్కులను కొనసాగిస్తామని సర్పంచులు అధైర్యపడకుండా ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న పోరాటంలో పార్టీలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.గతంలో చరిత్రలో ఎన్నడు లేనివిధంగా 60 మంది సర్పంచులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు.సీఎం కేసీఆర్ నియంత పాలనలో తన కుటుంబం, బంధువులకు పదవులు, ఉద్యోగాలు తప్ప ఎవరికి పదవులు లేకుండా ఉద్యోగం లేకుండా చేస్తున్నాడన్నారు.సర్పంచులు అధైర్య పడకుండా ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,సర్పంచులు రాసాల జంగయ్యయాదవ్, తంగళ్ళపల్లి శ్రీనివాస్‌చారి, కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగెల ప్రదీప్, మాటూరి బాలేశ్వర్ పాల్గొన్నారు.





ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ పనులు బంద్ చేసిన అంగన్వాడీలు

నవతెలంగాణ-భువనగిరి

సోమవారం నుండి జిల్లాలో ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ పనులను రద్దు చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి చిలువేరు రమాకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోడ భాగ్యలు తెలిపారు. ఈమేరకు సోమవారం డీడబ్ల్యూఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ సోమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే పనిని రెండు సార్లు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో రికార్డులు రాయడం వల్ల అంగన్వాడీలు పనిభారంతో పాటు మానసిక ఒత్తిడికి గురౌతున్నారన్నారు.అందకే రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ పనులను నిలిపివేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ యాప్ పనులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ పనులు ఒకే రకమైన పనులు కావడంతో అదనంగా పని చేయాల్సి వస్తుందన్నారు. సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా యాప్ పనులను నిలిపి వేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.జిల్లాలోని అంగన్వాడీలందరూ యాప్ పనులను నిలిపివేయాలని కోరారు.



కంటి, దంత వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని బ్రాహ్మణవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ మహిళా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం కంటి, దంత వైద్య శిబిరాన్ని సోమవారం కలెక్టర్ పమేలాసత్పతి ప్రారంభించారు.స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు.వైద్య శిబిరంలో 100 మంది విద్యార్థులకు కంటి, దంత వైద్యపరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందచేస్తామని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు లావణ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు బండారు జయశ్రీ, కంటి వైద్యురాలు డాక్టర్ అరుణ, దంత వైద్యురాలు డాక్టర్ అశ్లేష, ప్రధానోపాధ్యాయులు చందులాల్, స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

42వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బీఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 42వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిన్నం లతారాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి భూ నిర్వాసితుల న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు.41 రోజులుగా గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని,లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైనా వెనకాడేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడత శారదఆంజనేయులుయాదవ్, ఉపసర్పంచ్ ఏడ్ల దర్శన్‌రెడ్డి, గ్రామస్తులు భూనిర్వాసితులు రావులనందు, ఎడ్ల చిన్నసత్తిరెడ్డి, నల్లమాసజహంగీర్, గణేష్, జిన్నా నర్సింహ, జూపల్లి దేవేందర్, బాచేపల్లి ఆగాచారి పాల్గొన్నారు .

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బీఆర్.అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత గణతంత్ర దినోత్సవం జనవరి 26న జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, అన్ని విద్యాసంస్థలు, ప్రతిచోటా గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని, భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేశారు.గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మాదిరిగా మరల జరగకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా జిల్లా అంతటికీ అన్ని శాఖలకు సర్క్యులర్ జారిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫీపుల్స్ మానిటర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సిర్పంగ శివలింగం మాదిగ, రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో వికలాంగులకు అన్యాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం నిర్వహించిన గ్రామసభయందు లబ్దిదారుల ఎంపిక జాబితాను ప్రకటించారని, ఈ జాబితాలో గ్రామంలోని వికలాంగులకు కేటాయించకపోవడం అన్యాయమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు స్వరూపంగా ప్రకాష్ , వనం ఉపేందర్ అన్నారు.ఈవిషయమై సోమవారం ఆ వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో వికలాంగులకు ఒక్క ఇండ్లు కూడా కేటాయించకపోవడమంటే వారి పట్ల ప్రభుత్వానికి, అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతుందన్నారు.భవిష్యత్‌లో వికలాంగులు ప్రభుత్వపథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బోల్లేపల్లి స్వామి, మహిళా జిల్లా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా కమిటీ సభ్యురాలు ఇంజాపద్మ, జిల్లా కమిటీ సభ్యులు నాగయ్య, జిల్లా నాయకులు నాగు నర్సింహ,కొండమడుగు గ్రామ కన్వీనర్ మంద నవీన్, కోకన్వీనర్ రాంరెడ్డి, భగవంతరెడ్డి, చిన్నగళ్ల నరేందర్, టి.గోపి, కె.అంజన్, కనకబోయిన నాగరాజు, కొండోజి శ్రీకాంత్, మద్దూర్ నవీన్, మచ్చ రాంప్రసాద్, ఆడెపు నర్సింహ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్య అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ జంగిటి కృష్ణ అన్నారు.మండలకేంద్రంలో సోమవారం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.చదువులు, ఆటలు, రచనలు విద్యార్థుల మేధోశక్తిని పెంచుతాయన్నారు.అనంతరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూషపాకరాములు,మండల శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఖాజాఅలీ, ప్రధానో పాధ్యాయులు సూరేపల్లి నారాయణ ఆధ్వర్యంలో ఎంఈఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, జిల్లా శాఖ మహిళా అసోసియేట్ అధ్యక్షులు ఎం.భవాని, ఎం.రవికుమార్, సుదర్శన్, బూడిద శ్రీనివాస్, కె.విజయ్‌కుమార్, కోట శ్రీనివాసరావు,తిరుపతిరెడ్డి,సీఆర్పీ తిరుపతి, సిబ్బంది బాబా తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు వెంటనే స్పందించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు అందజేసిన దరఖాస్తులపై అధికారులు వెంటనే స్పందించాలని కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావుతో కలిసి ఆయన పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు భూములకు సంబంధించిన వివరాలను మీ సేవ కేంద్రాలలో సరైన రీతిలో నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి (32) దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగ ఆరోపణలపై విచారణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని చిమిర్యాల గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధుల దుర్వినియోగంపై గత నెల ఎంపీటీసీ కలకొండ సౌజన్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై సోమవారం డీఎల్‌పీఓ శ్రీరాములు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ తీర్మానాలు, ఎంబీ రికార్డులను తదితర ఫైళ్లను తనిఖీ చేశారు. ఆరోపణలపై గ్రామ సర్పంచ్ కొండా శైలజ, వార్డు సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల దుర్వినియోగ ఆరోపణలపై సంబంధింత ఎంబీలను, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆరోపణలు నిజమని తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ నాగేశ్వర్‌రావు, కార్యదర్శి వీరబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులను ఇబ్బందులు పెడుతున్న బ్యాంకర్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

అటు ప్రభుత్వం ఇటు బ్యాంకర్లు రైతులను అరిగోస పెడుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ ఘాటుగా విమర్శించారు. సోమవారం ఆయన నేరేడుచర్లలోని వివిధ బ్యాంకులను సందర్శించిన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు.రైతుబంధు ఖాతాలోకి డబ్బులు పడగానే రైతుల పేరుతో ఉన్న బ్యాంకు రుణాల సాకుతో, రైతులకు సంబంధించిన బ్యాంకుల ఖాతాలను ఫ్రీజ్ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అంతకు ముందు తమ ఖాతాల్లో ఉన్న డబ్బులను తీసుకునేందుకు వీలుపడక అనేక అవస్థలు పడుతున్నారన్నారు.ప్రస్తుతం యాసంగి పంటకు పెట్టుబడి పెట్టే సీజన్‌లో రైతుల ఖాతాలను ఫ్రీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కారం చేయడం కోసం స్థానిక ఎమ్మెల్యే మౌనం వీడాలన్నారు.

బకాయిలు త్వరగా విడుదల చేయాలి

సూర్యాపేట :కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల డీఏ బకాయిలను త్వరగా విడుదల చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ కోరారు.సోమవారం స్థానిక జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేసిన తర్వాత ఆయన మాట్లాడారు.జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగుల డీఏ, ఏరియర్స్ బకాయిలు, జీతాలు సకాలంలో పడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అదే విధంగా ఉద్యోగుల జీతాలు ప్రతి నెల 10 వ తేదీ న పడుతూండటం తో గృహ, వ్యక్తి గత లోన్లు తీసుకున్న ఉద్యోగుల చెక్ లు బౌన్స్ అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఉద్యోగుల సిబిల్ స్కోర్ దెబ్బతింటున్నదని ప్రతినెలా 5వ తేదీ లోపు వేతనాలు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆయన వెంట సీపీఎస్ నాయకుడు గుణగంటి నర్సింహ తదితరులు ఉన్నారు.

ముగిసిన పోస్టల్ మేళా

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని అనంతారం గ్రామంలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ అఖిలరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించిన పోస్టల్ మేళా సోమవారం ముగిసింది.ఈ సందర్భంగా రికరింగ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా వంటి అకౌంట్లపై అవగాహన కల్పించినట్లు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ తెలిపారు. మేళా సందర్భంగా మొత్తం 35 అకౌంట్లు ప్రారంభించినట్టు తెలిపారు.

ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో ప్రాజెక్ట్ అవనిలో భాగంగా మార్పు సొసైటీ ఆధ్వర్యంలో హంస ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణాకేంద్రాన్ని తెలంగాణ ఉద్యమకారులు, హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు సుధాకర్ లక్ష్మి, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ప్రారంభించారు.మహిళలకు చేయూత నివ్వడం కోసం ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించామని హంస ఫౌండేషన్ చైర్మెన్‌చెరుకు లక్ష్మీ, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి శ్రీకాంత్ రాజు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు సంపాదించుకోవాలని స్వశక్తి తో ఉండాలని, తమ కాళ్లపై తామే నిలబడి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం కోసం కుట్టుమిషన్ల శిక్షణ పొందాలన్నారు. శిక్షణ అనుభవజ్ఞులైన వారిచే నేర్పించబడి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ అధ్యక్షులు పోరెల్ల విప్లవకుమార్, హంస ఫౌండేషన్ మండల బాధ్యులు కారుపోతుల రాజకుమార్, గణేష్ ముదిరాజ్, ట్రైనర్ జుబెద, ముద్రబోయిన పులమ్మ, మెడబోయిన వెంకన్న, మహేష్, పేరాల నరేష్ పాల్గొన్నారు.

మిర్చితోట వ్యాధుల నివారణకు వాడే పద్ధతులపై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

మిర్చి రైతులకు మిర్చి తోటలలో సంభవించే వ్యాధుల నివారణ కోసం వాడే పద్ధతులను ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి తెలిపారు.సోమవారం మండలపరిధిలోని రావులపల్లి గ్రామంలో మండలం, రావులపల్లి రెవెన్యూ పరిధిలోని మిర్చి తోటలను పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు మిర్చి తోటలలో చేపట్టవలసిన యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు.చడం జరిగింది.నల్లతామర పురుగుల నివారణకు లీటరు నీటికి 10000 పీ పీఎం వేప నూనె 3 మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.జీవ నియంత్రణ శిలీంద్రాలైన బవేరియా బాసియానా లేదా లెకానిసిలియం లేకని 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.పురుగుమందులు ఎకరానికి ఫిప్రోనిల్ 80WG 40 గ్రాముల నుండి 50 గ్రాములు లేదా లీటరు నీటికి 0.5 గ్రాములు లేదా సయాంత్రి నిలిప్రోలు 1.2 మి లీ లీటర్ నీటికి లేదా ఇమీడా క్లోప్రిడ్ 40ఎంజీ ఫిప్రోనిల్ 40శాతం డబ్ల్యూజీ 40 గ్రాములు ఎకరానికి మార్చి మార్చి నాలుగు రోజుల వ్యవధిలో పిచికారీ చేస్తే పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చన్నారు.మిరపలో వేరుకుళ్లు నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ లేదా



బ్లైటాక్స్ అనే మందును లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదళ్లలో వేర్లు బాగా తడిచేటట్టుగా పోయాలన్నారు.ఈ సందర్శనలో రైతులు శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగులు మరింత బాధ్యతగా పనిచేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పీఏసీఎస్ ఉద్యోగులు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో సంఘం ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పీఏసీఎస్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం హెచ్‌ఆర్ పాలసీ ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తుందన్నారు.దానికి అనుగుణంగానే పెరిగిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఎస్‌ఏ,ఎల్‌టీ రుణాల రికవరీ విషయంలో నూటికి 100 శాతం లక్ష్య సాధన సాధించాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన పాలసీ ప్రకారం ఉద్యోగుల పనితీరు పట్ల పర్యవేక్షణ ఉంటుందని హెచ్‌ఆర్ పాలసీకి అనుగుణంగా పని చేయాలని సూచించారు.తమ పాలకవర్గం వచ్చిన నాడు సుమారు రూ.10 కోట్ల టర్నోవర్ ఉన్న సంఘం నేడు రూ.24 కోట్ల టర్న్ వరకు తీసుకెళ్లామన్నారు.రానున్న రోజుల్లో రూ.30 కోట్ల టర్నవర్ లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. సీఈఓ సంఘ ఉద్యోగుల కృషితోనే నేడు కోదాడ సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రాండ్‌గా మనువడి బర్త్ డే వేడుకలు సెలబ్రేట్ చేసిన తాత

- మనువడి బర్త్ డే రోజున సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-సూర్యాపేట

తన ముద్దుల మనువడి పుట్టిన రోజు పురస్కరించుకుని సేవా కార్యక్రమాలను నిర్వహించి పేదల పట్ల తమ కుటుంబానికి ఉన్న దాతృత్వాన్ని తాత చాటుకున్నారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఏకైక కుమారుడు వేమన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఘనంగా జరిగాయి.జగదీశ్‌రెడ్డి తండ్రి అయిన గుంటకండ్ల చంద్రారెడ్డి తన ముద్దుల మనవడు వేమన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెడికల్ కాలేజ్ ఆస్పత్రి అవరణలో తన సొంత నిధులతో రోగులకు , వారి బంధువులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో తోటివారికి సహాయపడడంలో ఉన్న తృప్తి ఎక్కడా లభించదన్నారు.తన తోటి స్నేహితులకు మనువడు వేమన్‌రెడ్డి సహాయం చేయడాన్ని, ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవడానికి వేమన్ పడే తపనను తాను గమనించానని తెలిపారు.అందుకే తనకు ఇష్టమైన సేవా కార్యమాన్ని అయన పుట్టిన రోజున నిర్వహించడం ద్వారా మనువడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి, రమేష్ చంద్ర,శ్రీనివాస్‌రెడ్డి,బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ జనహక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులుగా అశోక్‌గౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా తొనుకునూరి అశోక్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ చేతుల మీదుగా సోమవారం నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ నిత్యం గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడుతానన్నారు.తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మండల అధ్యక్షుడిగా గుండగాని దుర్గయ్య గౌడ్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బిక్కి బుచ్చయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షలు చౌగాని శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సున్నపు జలంధర్‌గౌడ్,ఉపాధ్యక్షులు తండు మహేష్‌గౌడ్, తుంగతుర్తి డివిజన్ ప్రధానకార్యదర్శి గునగంటి శ్రీనివాస్‌గౌడ్, గోపగాని వెంకన్నగౌడ్, గునిగంటి యాదగిరిగౌడ్, ప్రవీణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం

నవతెలంగాణ-కోదాడరూరల్

పీఎంశ్రీకి ఎంపికైన పాఠశాలలను ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. సోమవారం మండలంలో పీఎం శ్రీ స్కూల్స్‌కు ఎంపికైన శ్రీ కట్టా సాయి భవాని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంబేద్కర్ కాలనీలలోని పాఠశాలలను తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యాశాఖ ఎంపిక చేసిన పాఠశాలల్లో భౌతిక వసతులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు, పాఠశాల తరగతి గదులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై సమగ్ర పరిశీలన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాఠశాలల్లో డిజిటల్ ఎడ్యుకేషన్, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ తనిఖీ బృందంలో మండల నోడల్ అధికారి వీ.రామారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు, ముత్తవరపు భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు శివకుమారి, శ్రీనివాసరెడ్డి, పద్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అకౌంట్లను హోల్డ్‌లో పెట్టొద్దు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని రైతుల అకౌంట్లను బ్యాంకులు హోల్డ్‌లో పెట్టడాన్ని సజ్జాపురం గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు గుర్రం ధనమూర్తి ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద అందిస్తున్న రైతుబంధు ఆర్థికసాయాన్ని, జాన్‌పహాడ్ ఎస్‌బీఐ బ్యాంకు రైతులకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు.స్వయాన ఆర్థిక మంత్రి హరీష్‌రావు బ్యాంకర్లను అలా చేయవద్దని కోరినా క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

గౌడ జన హక్కులపోరాట సమితి మండల అధ్యక్షునిగా లింగమల్లయ్య

నవతెలంగాణ-నూతనకల్

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయకుమార్ గౌడ్ ఆదేశానుసారం ఆ సంఘం మండల అధ్యక్షునిగా పులుసు లింగమల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎన్నికైన పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యకమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, ఉపాధ్యక్షులు చౌగోని శ్రీనివాస్‌గౌడ్,చౌగోని వెంకటేశ్వర్లు, తండు మహేష్‌గౌడ్, గుణగంటి శ్రీనివాస్‌గౌడ్,సున్నపు జలంధర్, పులుసు వెంకన్న,అనంతుల రాఘవులు, ఎల్లయ్య పులుసురవిగౌడ్, సత్తయ్యగౌడ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగుల డీఏను విడుదల చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రిటైర్డ్ ఉద్యోగుల డీఏను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఓరుగంట సత్యనారాయణ డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, రిటైర్డ్ పోలీస్ అధికారి దుగ్యాల రాజేశ్వరరావు, కాసం మల్లయ్య, మిట్టగడుపుల పురుషోత్తం, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, సంపత్‌రావు, సోమయ్య, దాసు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ టీవీ. కృష్ణారెడ్డి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సిద్ధిరాల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, జిల్లా నాయకులు రావిరాల మారయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, నామిని ప్రభాకర్, ఎలగందుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-కేతేపల్లి

హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరాపార్క్ దగ్గర కోర్టు అనుమతితో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు వెళు తున్న కేతేపల్లి కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచులకు నిధులు రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్న నేపథ్యంలో ధర్నాకు వెళ్తున్న వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్, జిల్లా నాయకులు కోటా పుల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకురాలు నకిరేకంటి మంగమ్మ, గ్రామ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య ఉన్నారు.

కేటాయించిన ఇంటి స్థలాలనుపేదలకే ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నేరేళ్లపల్లి గ్రామంలో సుమారు 17 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణాల కోసం గ్రామంలోని సర్వేనెంబర్ 167, 175, 237, 334, 166 లలో 7 ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సుమారు 200 మందికి సర్టిఫికెట్లు ఇచ్చింది. అనంతరం అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా ఇప్పటివరకు ఉండడంతో గ్రామంలో కొందరు ఆ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని, తమకు కేటాయించిన ఇంటి స్థలాలను సర్వే చేయించి గృహాలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు లబ్దిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు, కూలి పనులు చేసుకొనే వారు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉంటే అప్పటి ప్రభుత్వం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయంలో పేదలకు ఇంటి స్థలాల కోసమని ప్రభుత్వం ఏడెకరాల 20 గుంటల భూమిని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు 200 మందికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం వారికి గృహాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోకపోగా పేద ప్రజలకు ఇంటి స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని ఇప్పుడు క్రీడాస్థలాలు, రైతు వేదికల పేరుతో ప్రభుత్వం లాక్కోవాలని చూస్తుందని ఆరోపించారు. తక్షణమే పేదలకు ఇచ్చిన భూమిలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అప్పటి వరకు సీపీఐ(ఎం) పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆక యాదయ్య, మహేష్, యాదమ్మ, వెంకటమ్మ, అలివేలు, సుల్తాన్, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా జయంతి వేడుకలు

నవతెలంగాణ-దేవరకొండ

దేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎర్ర అంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతులకు అండగా ఉండి, ముస్లిం, దళిత, బహుజనులకు మహిళలకు విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ రైస్, గోపాల దాస్ చెన్నయ్య, పొట్ట మురళి, ఎర్ర విజయ్, జానీ, ఇనాం ,వెంకటేష్, నరసింహ, అంజయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ను టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలునాయక్, చల్మ రెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్ మాట్లాడుతూ ఈ మహాసభల్లో కేరళ మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కేకే. శైలజ ప్రారంభోపన్యాసం చేస్తారని, అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యావేత్తలు చుక్కారామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల ఉపాధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, మచ్చ సునీత ,కోశాధికారి ప్రతాప్, సీనియర్ యూటీఎఫ్ నాయకులు కొడుమూరి వెంకట్రామిరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, మద్దెల ప్రసాద్, వీరా సింగ్, ప్రశాంత్ కుమార్, ఒరువాల సరిత, షర్ఫుద్దీన్,లూసీ, నాగేశ్వర్, గంగాధరాచారి, సైదా నాయక్, ఏ రాజా, గ్రేస్ రామోల, మన్నెం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నోముల నర్సింహయ్య సేవలు చిరస్మరణీయం

- దివంగత నోముల నర్సింహయ్య విగ్రహ ఆవిష్కరణ
- భూ పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నియోజకవర్గానికి దివంగత ఎమ్మెల్యే నోముల నరసింహయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని నెహ్రూ పార్క్‌లో దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య 67వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ట్రై కార్ చైర్మెన్ రామచంద్రనాయక్ సోమవారం నర్సింహయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. పెద్దవూర మండలం పర్వేదుల గ్రామానికి చెందిన 43 మంది లబ్దిదారులకు 52 ఎకరాల భూ పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..పేద, బడుగు బలహీన, సంపన్న వర్గాల ప్రజలందరికి నోముల నర్సింహయ్య ఆదర్శ ప్రాయంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. కార్యకర్తలు, ప్రజలు నియోజకవర్గంలోని ప్రతిమండలంలో విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని కోరుకున్నారని కోరుకుంటున్నట్లు గానే



సోమవారం నందికొండలో ప్రతిష్ఠించి నన్నే ఆవిష్కరణకు పిలవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ చైర్మెన్లు, డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి, మండల, గ్రామ, పట్టణ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో జరిగిన అవక తవకల గురించి పోరాడుతున్న విద్యార్థి నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం, వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రాథమిక హక్కును పోలీసులు, ప్రభుత్వాలు అణచి వేయడం నియంతృత్వ చర్య అన్నారు. అన్నీ విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు అన్ని దీని పై స్పందించాలని, ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, వరప్రసాద్, రాకేష్, సాయి, సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా నడ్డి శివకృష్ణయాదవ్

నవతెలంగాణ-పెద్దవూర



జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి చెందిన నడ్డి శివకృష్ణ యాదవ్‌ను నియమించినట్టు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ సోమవారం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో శివకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్, జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం సేవ చేస్తానని తెలియజేశారు.

క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని సపావత్ తండాలో గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 12వ తేది నుండి 16వరకు నిర్వహించే సపావత్ తండా ప్రీమియర్ లీగ్ సీజన్-2 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సంబంధించిన కరపత్రాలను నాగార్జునసాగర్ నందికొండలోని వైఎస్ఆర్‌టీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ రమావత్ స్వామినాయక్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సపావత్ తండాలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామీణ ప్రాంతమైన సపావత్ తండాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత క్రీడలలో రాణించాలన్నారు. అనంతరం క్రికెట్ నిర్వాహకులు మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా వైఎస్ఆర్‌టీపీ సాగర్ ఇన్చార్ స్వామి నాయక్ రూ. 25,000, ద్వితీయ బహుమతిగా సపావత్ తండా బీఆర్ఎస్ సర్పంచ్ మునినాయక్ అండ్ నాగ నాయక్ రూ. 15,000 మూడవ బహుమతిగా గణేష్, యువజన సంఘం ఆధ్వర్యంలో రూ. 10,000 బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సకాలంలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వై.ఎస్.ఆర్.టిపి యూత్ అధ్యక్షులు రమావత్ హనుమా, యువజన సంఘం సభ్యులు ప్రవీణ్, రాము, నాగు, రవి, రంగా తదితరులు ఉన్నారు.

బడి ఈడూ పిల్లలను గుర్తించిన అధికారులు

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో పది మంది బడి ఈడు పిల్లలను గుర్తించి, వారిని అధికారులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ పక్కన గల ఇటుక బట్టీలో ఒరిస్సా వలస కార్మికుల కుటుంబాలకు చెందిన పదిమంది బడి ఈడు పిల్లలను సోమవారం గుర్తించి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు రామచంద్రయ్య వంగూరి వీరయ్యలు చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబైటి పిల్లల సర్వేలో భాగంగా 14 సంవత్సరాలలోపు బాల బాలికలందరూ పాఠశాలల్లోనే ఉండాలన్నారు. ఆ పది పిల్లలు ఒరిస్సా వారైనప్పటికీ ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యను అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆ పిల్లలు పాఠశాలల్లో చదివే విధంగా ఇటుక బట్టి యజమాని ఏర్పాటు చేయాలని కోరారు. మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్ ఈ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శారద తదితరులు పాల్గొన్నారు.

రిటైల్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మొబైల్ షాప్ అసోసియేషన్ డీఎస్పీకి వినతి

నవతెలంగాణ-నల్లగొండ

బయటి నుండి వచ్చిన మార్వాడీ వ్యాపారస్తులు హోల్‌సేల్ వ్యాపారం పేరిట వచ్చి రిటైల్ వ్యాపారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మొబైల్ షాప్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీని వల్ల స్థానికంగా ఈ మొబైల్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న 120 షాపుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం కనీసం నెలసరి కిరాయిలు కట్టే పరిస్థితులు లేవని తెలిపారు. మార్వాడీ వ్యాపారస్తులు కేవలం హోల్‌సేల్ వ్యాపారం మాత్రమే చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మార్వాడీలు మాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తదితర సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు పీ. రాజు, ఉపాధ్యక్షులు అజీమ్, కోశాధికారి భాస్కర్, కార్యవర్గ సభ్యులు, షాపుల యాజమానులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నకిరేకల్ :



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అంతకుముందు నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాల నుండి నియోజకవర్గంలోని స్కూల్ బాల, బాలికలచే ర్యాలీ నిర్వహించి అనంతరం మినీ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండా, క్రీడల జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి జడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ పెళ్లిరోజు వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్‌నాయక్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కౌన్సిలర్ దంపతులు ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం కౌన్సిలర్లు వివాహావార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమేష్ జి, మంగతనాయక్, ఆదాసు నాగరాణి, నిమ్మల ఇందిరా, ఎస్‌సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, చంద్రయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపుకు యువకులు కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బూత్ జోడో కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువత ఎక్కువగా కృషి చేయాలనీ, ప్రతి బూత్ స్థాయిలో కంకన్న బద్ధులై పనిచేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. అందుకోసమే ఈ యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం చెపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా అత్యధిక మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని చెప్పారు. యువకులు నిరుద్యోగ యువత ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాతంగి సంజయ్, పర్వేజ్ ఖాన్, సతీష్ నాయుడు, సికిందర్, ఇమ్రాన్, చంటి, అశోక్, పిల్లలమర్రి శేఖర్, మస్నం కిరణ్, నవీన్‌రెడ్డి, వినయ్, మస్తాన్, బెజ్జం నాగరాజు, రాహేల్, తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిండి

హైదారాబాద్ లో జనవరి 13,14 న జరిగే టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ డిండి మండల అధ్యక్షులు జి రామారావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాల డిండి లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.పెంటవతి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.రామారావు, ఉపాధ్యక్షులు ఎం.సుజాత, ప్రధానకార్యదర్శి నారోజు పవన్, కోశాధికారి వి.శ్రీనయ్య, మహిళ కన్వీనర్ ఉషారాణి, సీనియర్ నాయకులు పరంగి, హేమలత, ఉమాదేవి, సరోజ, అనిత, నాగేశ్వర్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలువురు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న పోతుల శాంతమ్మ, వరికుప్పల పెద్దులు అనారోగ్యంతో బాధపడుతుండగా సోమవారం టీపీసీసీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వారిని పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు వరికుప్పల ముత్తయ్య మాతృమూర్తికి గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక, వంటెపాక విక్రమ్, వంటెపాక సతీష్, శ్రవణ్, దైద సురేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా కార్యదర్శిగా బుడిగపాక గోవర్ధన్ మాదిగ

నవతెలంగాణ- నాంపల్లి

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవనంలో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ సమక్షంలో నల్లగొండ జిల్లా టీఎస్ ఎంఆర్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఇంచార్జ్ నకిరేకంటి అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించగా జిల్లా కార్యదర్శిగా నాంపల్లి మండలం లోని శుంకిశాల గ్రామానికి చెందిన బుడిగపాక గోవర్ధన్ ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని. అలాగే తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు కత్తుల తులసి దాస్, జాతీయ కార్యదర్శి మేడి నరసింహ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు దైద రవి, రాష్ట్ర కార్యదర్శి బుషిపాక నరసింహ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంపీఓల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అథర్ ఫర్వేజ్

నవతెలంగాణ-కట్టంగూర్



మండల పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కట్టంగూర్ ఎంపీఓ మహమ్మద్ అథర్ ఫర్వేజ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గత పర్యాయం పనిచేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను రెండోసారి ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా వరంగల్ జిల్లాకు చెందిన శేషంజన్ స్వామిని, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ జిల్లా నుంచి అథర్ ఫర్వేజ్ ను తిరిగి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫర్వేజ్ మాట్లాడుతూ మండల పంచాయతీ అధికారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతినిత్యం పర్యటించేందుకుగాను అందరూ ఎంపీఓలకు ప్రభుత్వం వాహన సదుపాయం కల్పించడంతోపాటు ప్రతి ఎంపీఓ కు సహాయకున్ని నియమించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై త్వరలో సీఎం, పంచాయతీరాజ్ మంత్రులను కలిసి తమ డిమాండ్లను నెరవేర్చుకుంటామన్నారు. తమకు రెండవసారి అవకాశం కల్పించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫర్వేజ్ ఎన్నిక పట్ల జిల్లా పంచాయతీ అధికారి దేప విష్ణువర్ధన్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మీనారాయణ, కట్టంగూర్ ఎంపీడీవో పోరెళ్ల సునీత, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

గిరిజన హాస్టళ్లలో పని చేస్తున్న వర్కర్లను రెగ్యులర్ చేయాలి

- రమావత్ దినేష్ నాయక్ డిమాండ్

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతి గృహంలో పని చేస్తున్న వర్కర్లను రెగ్యులర్ చేయాలని 47 రోజులుగా సమ్మె చేస్తున్న వర్కర్లకు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్ నాయక్ సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ హాస్టల్, ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న అర్హులైన డైలివేజ్ వర్కర్స్ అందరినీ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెగ్యులరైజ్‌కు అర్హులు కానీ వారందరిని టైమ్ స్కెల్ 30 శాతం కలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల 5 లోగా జీతాలు చెల్లించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేస్తూ రెగ్యులర్ చేసి ఆరోగ్య భీమా, సెలవులతో కూడిన 12 నెలల వేతనాలు ఇవ్వాలని కోరారు. స్త్రీలకు ప్రసూతి ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కలతో కలిసి సంక్షేమ భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ధీరవత్ రమేష్ నాయక్, నల్లగొండ గిరిజన వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు రమావత్ యాదగిరి నర్సింహా, వర్కర్లు జయ, దేవసింగ్ నాయక్, నాగరాజు, ధర్మేందర్, భారతమ్మలి తదితరులు పాల్గొన్నారు.

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్

నవతెలంగాణ-కట్టంగూరు

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన గంగాదేవి రమేష్ ముదిరాజును నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాహిత్యకారులను, ఉద్యమకారులను ప్రోత్సహించేందుకు 2016 సంవత్సరంలో సంస్థను ప్రారంభించామని 27 రాష్ట్రాల్లో విస్తరించినట్లు రాధాకృష్ణ తెలిపారు. హైదరాబాదులోని సంస్థ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు నీరుడు కృష్ణ, కార్యాలయం విష్ణు ఉన్నారు.


ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు విలేకరులు

నవతెలంగాణ-డిండి

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి వారదులు విలేకరులు అని డిండి ఎస్ఐ జి. సురేష్ అన్నారు సోమవారం డిండి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన టియుడబ్ల్యుజె మండల కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా విలేకరులు ఉన్నారని అన్నారు. పోలీసులతో ఎక్కువగా మమేకమయ్యేది విలేకరులని అన్నారు. దిండి మండలంలో విలేకరులు యూనిట్ గా ఉండి అధికారులతో సహకరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. విలేకరులు ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రజా సమస్యలను వాస్తవంగా ప్రచురించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విలేకరులకు వివిధ సమస్యలు ఉన్న ప్రజా సమస్యల పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు. గౌరవ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు బలుమూరి సైదులు, ప్రధాన కార్యదర్శి కె.లింగమయ్య, ఉపాధ్యక్షులు దర్శనం విష్ణు, సహాయ కార్యదర్శి బికుమాండ్ల మధుసూదన్, కోశాధికారి జిల్లాని లను సన్మానించారు. ఈ క్రమంలో టియుడబ్ల్యుజె డివిజన్ నాయకులు ఆంజనేయులు, యం.లింగం, ఎస్. మధుసూదనాచారి, గ్రామ ఉప సర్పంచ్ లోకం వెంకటేష్ నాయకులు మేకల కాశన్న, గిరమోని శ్రీనివాసులు, బాధమోని శ్రీనివాసులు. పున్న దినేష్, ఎటి కృష్ణ, బొల్లె శైలేష్, ఏం ఏ కలీం తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-డిండి



డిండి మండల కేంద్రంలోని గౌతమి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము (2001-2002)ఏడవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ చిన్న తనంలో పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం ఒకరిని ఒక్కరు ఆప్యాయత, ఆత్మీయంగా పలకరించుకొని తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. చిన్న తనంలో ఆడిన ఆటలను, పాడిన పాటలను గుర్తు చేసుకొని ఆనందించారు. ఈ వేడుకలను ఉద్దేశించి విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ విలువైన సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రదానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, వెంకటేష్, రామ చంద్రయ్య, శ్రీనివాస్ శర్మ జ్యోస్ను, ఉమ్మర్, చందూలాల్, వెంకట్ రెడ్డి, క్రిష్ణవేణి, జ్యోతి, విద్యార్థులు అనిల్, హన్మంతు, పర్వతాలు, జంగయ్య, రామేశ్వర్, మౌనిక, అనిత, శృతి, చత్రు, రామన్, తిరుపతి, శేఖర్, సోని తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో రైతు సేవ కేంద్రాల వర్క్ షాప్

నవతెలంగాణ-మాడుగులపల్లి

సోమవారం రోజు హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆగ్రో రైతు సేవా కేంద్రాల వర్క్ షాప్ లో మాడ్గులపల్లి మండలం తరుపున ఆగ్రో రైతుసేవ కేంద్రాల మండల అధ్యక్షుడు కట్టా సిద్దార్థ రెడ్డి పాల్గొన్నారు. వారితోపాటు నాతాల రామ్ రెడ్డి పాల్గొన్నారు.




టై, బెల్టు, ఐడి కార్డుల పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి

సోమవారం చింతపల్లి మండలంలోని గడియ గౌరారం ప్రాథమిక పాఠశాలలో టై బెల్టు ఐడి కార్డ్ పంపిణీ చేశారు. ఈ టై బెల్టు ఐడి కార్డుల కార్యక్రమం పంపిణీ చేసిన వారు విదేశాల్లో ఉద్యోగం చేస్తూ నిరుపేద పేద విద్యార్థులకు కోసం కట్ట యశ్వంత్ రెడ్డి టై బెల్టు ఐడి కార్డులు వారు సహాయం చేసినారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్మన్ రహీం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు కోసం ఎన్నారైలు తన గ్రామాన్ని మర్చిపోకుండా విద్యార్థులకు పై బెల్టు పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వాతి కాంప్లెక్స్ హెచ్ఎం జంగయ్య గారు ఎస్ఎంసి చైర్మన్ రహీం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయులు అరుణ జ్యోతి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహాసభలకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ మాజీ వైద్య శాఖ మంత్రివర్యులు శైలజ టీచర్, విద్యావేత్త చుక్క రామయ్య, ఆచార్య నాగేశ్వర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఈ మహాసభలలో జాతీయ విద్యా విధానం, సిపిఎస్ వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు రూపొందించుకుంటామని, ఉపాధ్యాయులు విద్యారంగ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ చింతమళ్ళ వరలక్ష్మి, కోశాధికారి జి.భద్రయ్య సీనియర్ నాయకులు చింతపల్లి రవీందర్, ఎల్.నగేష్, బి.శ్రీనివాసరావు, కె.బాలాజీ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి నోముల నరసింహయ్య

నవతెలంగాణ-నకిరేకల్

తన జీవితకాలం పేదల అభ్యున్నతికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన నాయకుడు నోముల నరసింహయ్యని రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య పేర్కొన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య జయంతిని పురస్కరించుకొని స్థానిక మెయిన్ సెంటర్‌లో ఆకుల సోమన్న మిత్రమండలి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష ఉట్టిపడే విధంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పిట్టకథలతో ప్రజా సమస్యలపై గళం విప్పిన నాయకుడని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, టిఆర్ఎస్ నాయకులు గాదగోని కొండయ్య, నోముల గోవిందరాజులు, బండపల్లి శ్రీనివాస్, సిపిఎం నాయకులు రాచకొండ వెంకన్న, వంటిపాక వెంకటేశ్వర్లు, వంటిపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, మర్రి వెంకటయ్య, అంబేద్కర్, సర్పంచ్ వలిశెట్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సార్ధా కాన్వెన్షన్ సెంటర్ లో ఈనెల13, 14 తేదీలలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను టీఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జెడ్ పి హెచ్ ఎస్ మర్రిగూడ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు కే బిక్షమయ్య, జిల్లా కార్యదర్శి కే. కృష్ణారెడ్డి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర మహాసభలను మండలం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి .పరమేశ్వరి ,ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధులు డి.సుందరయ్య, బి.దీవంత, కే శ్రీనయ్య, డి.నారాయణరెడ్డి, కే. శ్రీను,టి.మంజుశ్రీ, వి.సుధారాణి, ఎన్.అంజయ్య,ఎల్. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఫాతిమా జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా పట్టణ పుర ప్రముఖుడు, సీనియర్ సిటిజన్ నకిసాబ్బబ్ హుస్సేన్ నివాసం నందు సోమవారం భారతదేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఫాతిమా షేక్ తన సొంత ఇల్లును సావిత్రిబాయి పూలే కోసం బడుగు బలహీన వర్గాల విద్య కోసం, మహిళా సాధికారిక కోసం తన సొంత ఇల్లు జాగాను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఫాతిమా షేక్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి పాఠ్యపుస్తకాల్లో చరిత్ర లిఖించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రెటరీ ఎం ఏ నజీర్, సీనియర్ న్యాయవాదులు బి ఎస్ పి, సీనియర్ నాయకులు నజీరుద్దీన్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, అడ్వకేట్ బిఎస్పి పార్టీ సీనియర్ నాయకులు ఎండి మసీదుద్దీన్, పట్టణ కౌన్సిలర్ బషీర్, టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జాఫర్ మహమ్మద్, హుస్సేన్ అస్రార్ వజీత్, ఎండి పాషా, ఎండి జహీద్, సయ్యద్, షేక్ అహ్మద్, ఎండి సలీవుద్దీన్, సయ్యద్, సఖి, హుదన్, ఎండి ఖలీల్ అహమ్మద్, తదితరులుపాల్గొన్నారు.

తాత్కాలిక సర్పంచ్ ఎన్నిక

నవతెలగాణ - నిడమనూరు

మండలం లోని గుంటుక గూడెం బిఆర్ఎస్ పర్టి ఇంఛార్జి సర్పంచ్ అక్కి సరిత ను పదవి నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఈ నేల 7 న ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని పార్టీకి చెందిన వార్డు సభ్యులూ గత నెల 30 న ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడం తో ఉన్నతాధికారులు ఆమెను విదుల నుండి తొలగించారు. కాగా సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయితి తాత్కాలిక సర్పంచ్ గా శంకరయ్య ను ఏకగ్రీవం గా వార్డు సభ్యులూ ఎన్నుకున్నారు. దీంతో గ్రామం లో ఉన్నా సమస్యల పరిష్కారానికి చెక్ పవర్ అనుమతి లభించినట్లు అయ్యింది. అంతకు ముందు ప్రత్యక్ష ఎన్నికల్లో గుంటుక గూడెం సర్పంచ్ గా గన్నేపాక స్వామి పంచాయితి సర్పంచ్ గా ఎన్నికవగా అయన గుండె పోటుకు గురై మృతి చెందడం తో అయన స్థానం లో ఉప సర్పంచ్ గా ఉన్నా అక్కి సరితకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె. ప్రమోద్ కుమార్ ఎంపీఓ రామలింగయ్య ఎంపిటిసి చిలుముల సంతోష్ పంచాయితి సెక్రెటరీ గ్రామస్తులు పాల్గోన్నారు.

ఉపాధ్యాయుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ - నిడమనూరు



తమకు చదువు ఉపాధ్యాయుడు ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదానికి గురవడం తో విషయం తెలుసుకున్న పాటశాల పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువుకు అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన రాదా కృష్ణా గత 20 ఎండ్ల క్రితం మండల కేంద్రం లోని విద్యాబారతి పాటశాల లో ఉపాధ్యాయుడిగా పని చేసి ప్రస్తుతం సొంత పనులూ చూసుకుంటున్నాడు. గత మూడు రోజుల క్రితం సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతన్ని హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా ముక్కు, కన్ను కు తీవ్ర గాయాలు అవడం తో చికిత్సను అందించారు. విషయం తెలుసుకున్న 2002 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.52 వేలు సమకూర్చి నిమ్స్ ఆసుపత్రిలో రాదా కృష్ణా కు అందజేశారు. ఈ కార్యక్రమం లో బొమ్ము హరిబాబు బండారు మహేందర్ పంగా సురేష్ బొడ్డుపల్లి శ్రీను వేంకట నారాయణ మహేందర్ రెడ్డి కిరణ్ కుమార్ జబ్బా హరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- నాంపల్లి

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాంపల్లి మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో బాలికల హాస్టల్ ని సంఘం నాయకులు సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్టల్స్ లో విద్యార్థులకు ఇప్పటివరకు నోట్ బుక్ లు, పెట్టెలు, ప్లేట్స్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీలు సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వకపోవడం వల్ల చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే దుప్పట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్



ఆవరణలో గడ్డి విపరీతంగా పెరగడం వల్ల పాములు వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే పరిశుభ్రం చేయాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కసిపాక సందీప్, రవి కిరణ్, కల్పన, త్రివేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో పాల్గొన్న చిట్యాల విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాల టౌన్



చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో కబడ్డీ క్రీడలల్లో చిట్యాల మండల కేంద్రానికి చెందిన బాల బాలికలు పాల్గొనడం జరిగింది. ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న బాలబాలికలని చిట్యాల మున్సిపాలిటి చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి,ఉపాధ్యాయులు శైలజ, రవీందర్ రెడ్డి, నాయకులు పొన్నం లక్ష్మయ్య జిట్ట చంద్రకాంత్, గంట్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా అమరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీపీసీసీ కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 44వ వార్డులో మహిళలు ప్రత్యేకంగా పూలమాలలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాలనీ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు మండలంలోని అవంతిపురంలో బదిరుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిచేశారు. అనేక వార్డుల్లో అమరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ. సలీం, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ధూళిపాల కళావతి, తలకొప్పుల సైదులు, లింగయ్యయాదవ్, వెంకట్, మహిళలు పెండం యాదమ్మ, మోహిని, గుండ హైమావతి, బంటు నాగమణి, కాసు రేణుక, స్వర్ణలత, సైదమ్మ, లింగమ్మ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఫాతిమా షేక్ భారతదేశంలోని అత్యుత్తమ సామాజిక సంఘసంస్కర్త విద్యావేత్తలలో ఒకరు,దేశంలో ఆధునిక విద్యను బోధించిన మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలని బీఆర్ఎస్ తుంగతుర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నజీర్ అన్నారు.సోమవారం వారి జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని మైనార్టీ పాఠశాలలో వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ మేరకు వారి యొక్క జీవిత చరిత్ర గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.అనంతరం మైనార్టీ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు అయిన సిరాజ్ ఉన్నిసాను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఉమారాణి, స్కూల్ కోఆర్డినేటర్ సుదర్శన్, జెట్టి శారద, ముజీబ్ నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

సర్పంచుల నిధులను జీపీ అకౌంట్‌లో జమ చేయాలని వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

దారి మళ్లించిన సర్పంచుల నిధులనువెంటనే గ్రామపంచాయతీ అకౌంట్‌లో జమ చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నపర్తి జ్ఞానసుందర్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.నేటి వరకు సుమారుగా 35 వేల కోట్ల రూపాయలను దారి మళ్లించిందని, దీని మూలంగా గ్రామపంచాయతీ సర్పంచులు సిబ్బందికి వేతనాలివ్వడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం దారి మళ్లించిన గ్రామపంచాయతీ నిధులను వారి ఖాతాలో జమ చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో చెరుకు.విజయకుమార్,కేసాని రాహుల్, గైగుల్ల శ్రీధర్,చిక్కుల. సాయికుమార్, వంశీ,శ్రీను,సంతు ఉన్నారు.

ప్రజల మనిషి నోముల నర్సింహాయ్యా

నవతెలంగాణ-నిడమనూరు

ప్రజా సేవ కొసం నిరంతరం తపించి ప్రాణాలు పోయేంత వరకూ ప్రజా క్షేత్రంలోనే ఉన్న గొప్ప నాయకుడు నోముల నర్సింహయ్య అనీ ఎమ్మేల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేంపాడ్ వద్ద నోముల నర్సింహాయ్యా 67 వ జయంతి సంధ్భంగా అయన కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి అనేక సమస్యలను పరిష్కరించారని పేర్కోన్నారు. అలుపెరగని పోరాటం చేసి ప్రజా క్షేతం లో నిలబడ్డ ఏకైక వ్యక్తిగా నిలిచారని తెలిపారు. ప్రజల గుండెల్లో చిరస్మరీయుడు గా నిలిచి పోయారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్ష కార్యదర్శి తాటి సత్యపాల్ నల్లబోతు వెంకటేశ్వర్లు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య సర్పంచ్ అరవ స్వాతి అశోక్ బిసి సంఘం మండల అధ్యక్షుడు అన్నే బోయిన కొండల్ తదితులున్నారు.



ఉద్యానశాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ సోమవారం ఆవిష్కరించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటలను సాగుచేసి తక్కువ సమయంలో ఎక్కువ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని కోరారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేసి నెలవారీగా నికర ఆదాయం పొందాలన్నారు.ఉద్యానవన,వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించి ఆయిల్‌ఫామ్ తోటలను నాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు,జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్,స్త్రీ సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ జన్మదినం సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్,ఆర్సీ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రకాష్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా లక్ష్మికాంత్, చల్లా లక్ష్మీప్రసాద్; వాసవి క్లబ్ ఐపీసీ బిక్కుమళ్ల కృష్ణ, ఆర్సీ కలకోట లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, చల్లా లక్ష్మయ్య, బోనగిరి కృష్ణ, ఓరుగంటికృష్ణమూర్తి, వంగవీటి కిరణ్‌కుమార్, కుంచపర్తి రాజశేఖర్, మిట్టపల్లి రమేష్, ఉప్పల శ్రవణ్‌కుమార్, తెరెడ్డిపల్లి సతీష్ డోకుపర్తి ప్రవీణ్ బజ్జురి శ్రీనివాస్, దాచేపల్లి సత్యనారాయణ, పసుమర్తి కృష్ణమూర్తి, కుక్కడపు సాలయ్య, భిక్షం, వెంకటేష్, సందీప్ పాల్గొన్నారు.